స్థాపితము 1926 రిజిష్టర్ నెం. వి-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 143 * హైదరాబాద్ 31-5-1963 శుక్రవారము * 6 పేజీలు 7 నయాపైసలు

ప్రభుత్వ స్టేషనరీ దొంగచాటుగా అమ్మకం

హైదరాబాద్, మే 30

ప్రభుత్వ స్టేషనరీని [illegible] వారు పాఠశాలలు దొంగచాటుగా అమ్ముతున్నారన్న ఫిర్యాదును పురస్కరించుకొని సెంట్రల్ స్టోర్స్ ఆఫీసర్లు సుల్తాన్ బజారులోని ఆనందభండార్, రత్నకుష్టిలోని [illegible] దుకాణాన్ని సోదాచేశారు.

ప్రభుత్వ వాటర్ మార్కుగల స్టేషనరీ సదుకాణాలలో చాలా కొరతగలదని, ఆ సంస్థ [illegible] వారు కాగితపు [illegible] విలువగల కాగితాలను రత్నకుష్టి దుకాణ యజమానులు అక్రమంగా అమ్ముతున్నారని అధికారులు అరెస్టుచేసినట్లు తెలిసింది.

కాంగ్రెస్‌లో బూటకపు సభ్యత్వ నిర్మూలన

న్యూఢిల్లీ, మే 30. కాంగ్రెస్ సభ్యత్వాల తనిఖీలో ఇరిగే తప్పుడు నకిలీ సభ్యులకు తగు సూచనలు చేయడానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కొందరు సభ్యుల కమిటీని వేసింది. ఈ కమిటీలో సి. సుబ్రహ్మణ్యం, బ్యాంతరాంగ్ నెహూరా, పాటిల్ అలి, నాగన్నాధరావు చంద్రకర (కిస్టర్) లు.

ఎ. ఐ. సి. సి. నుంచి రెండు కమిటీలగూడా నియమించింది అని కాంగ్రెస్ తెలిపింది. పార్టీలలో కాంగ్రెసేతర ఎం. పి లు ఎం.ఎల్.ఎ.ల పేర్లుకోడానికి నిజ ధనల రూపొందించుటకు, కాంగ్రెస్ పార్టీకి విరాళాల సేకరణకు కమిటీలు ఏర్పడినవి.

హైదరాబాదులోని సంజీవరెడ్డినగర్‌లో తక్కువ ఆదాయవర్గాల కాలనీ మరియు పాపింగ్ కేంద్రానికి గుజరాత్ గవర్నరు నవాబ్ మొహిదీనవాజ్ జంగ్ ఈనెల 29న ప్రారంభోత్సవం చేశారు.

రామగుండంలో 200 మెగావాట్ల అదనపు జనరేటర్లు

15 కోట్ల ఖర్చుతో, 30 నెలలలో నెలకొల్పవచ్చని డా॥ జయంతి ధర్మతేజ

[మా విలేఖరి]

హైదరాబాదు, మే 30

రామగుండంలో 2 వందల మెగావాట్ల శక్తిగల అదనపు జనరేటర్లను నెలకొల్పాలన్న ప్రతిపాదన ప్రకారం ప్రభుత్వం ఇప్పట్లో విదేశీద్రవ్యమారక రూపములోగాని దేశీయ కరెన్సీ రూపములోగాని యేమీ ఖర్చు చేయవలసిన అవసరంలేదని జయంతి తేశా కంపెనీ అధ్యక్షులు ప్రముఖ జీవ విజ్ఞాన శాస్త్రవేత్త అయిన డా॥ జయంతి ధర్మతేజ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమప్రతిపాదనపట్ల చాల అనుకూలాభిప్రాయము గలిగి ఉన్నదన్నారాయన.

కేంద్రప్రభుత్వం యీప్రతిపాదనను ఆమోదించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారాయన.

రాష్ట్రప్రభుత్వం మూడవ ప్రణాళిక ముగిసేసరికి సాధించతలచుకొన్న 5 వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తి లక్ష్యాన్ని సాధించవచ్చునని యిటువల ప్రపంచ బ్యాంకుతోను అంతర్జాతీయ అభివృద్ధి సంస్థతోను కుదుర్చుకొన్న ఒప్పందాల దృష్ట్యా రామగుండంలో 3 వందల మెగావాట్ల విద్యుత్తుకు మాత్రమే ఉత్పత్తి చేయడానికి అవకాశమేర్పడగలదన్నారు. ఈ కారణాన రామగుండంలో 2 వందల మెగావాట్లశక్తిగల అదనపు జనరేటర్లను తమ్మే యేర్పాటుచేయ సంకల్పించామని ఆ విధముగా ప్రణాళిక లక్ష్యంలో యేర్పడే తరుగును భర్తీ చేయుగలమని ధర్మతేజ చెప్పారు.

ఈ పథకం అమలుకు రు. 15 కోట్లు ఖర్చుకాగలదని దీనికి రూపకల్పన జరిగిన నాటనుంచి దీనికి 30 నెలలలో ఇది పూర్తి చేయవచ్చునన్నారాయన. పథకము అమలుకు అవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యం దేశీయ కరెన్సీని మొదట తామే సమకూర్చగలమని రాష్ట్ర ప్రభుత్వం యీ జనరేటర్లు ఉత్పత్తి ప్రారంభించిన మీద ఆ మొత్తాలు చెల్లించవచ్చునని డా॥ జయంతి ధర్మతేజ చెప్పారు. జనరేటర్లను సరఫరాచేయుటకు వాటిని నెలకొల్పుటకు యిక్కడనే ఒక కంపెనిని యేర్పాటు చేయగలమన్నారు. జనరేటర్ల నిర్మాణం పూర్తయినపుడట వాటిని ప్రభుత్వానికి యివ్వటము జరుగుతుందన్నారు. ఈ కృషిపై అజమాయిషీ అక్కరలేదని వాటిని నిర్మించటమే తమపనిఅని, మనస్సంతా యీ పథకంపై లగ్నమైవున్నదని దీనిని జయప్రదంగా నిర్వహించగలమని ఆశిస్తున్నామని డా॥ ధర్మతేజ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో తామేర్పాటు చేయతలచిన యితర పరిశ్రమలను గురించి వివరిస్తూ రిపబ్లికుపౌర (సోత) కంపెనిని నెలకొల్పే యేర్పాటు చురుకుగా సాగుతున్నాయని దీనిమీద తరూ 8 కోట్లు ఖర్చుకాగలవని దీనిలో భారీ ట్రక్కులు, తూటాలకేసులు, తుపాకి బ్యారన్సు ఉత్పత్తి చేయబడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దుక్కయినుము ఫ్యాక్టరీని యేర్పాటుచేసే పురోగతిలో వున్నామన్నారాయన.

ధుంబాలో అంతర్జాతీయ రాకెటు ప్రయోగ కేంద్రం

జెనీవా, మే 30

రోదసి శాంతియుత ఉపయోగ కమిటియొక్క శాస్త్రీయ సాంకేతిక ఉపసంఘం వివిధ దేశాలయొక్క ఐదు గురు నిపుణుల కేరళరాష్ట్రము (ఇండియా) లోని ధుంబాకుపై అంతర్జాతీయ ధ్వని రాకెట్ల ప్రయోగ స్థలాన్ని ఏర్పరచే అవకాశాల పరిశీలనకు నియోగింప నిర్ణయించింది. యీ స్థలం భూమి అయస్కాంత కేంద్రానికి సమీపముగా ఉన్నందున ధుంబా ఎన్నిక చేయబడుచుంది.

భారత రక్షణమంత్రితో ఫెర్‌హాల్ సమావేశం

న్యూఢిల్లీ, మే 30

ఆస్ట్రేలియా సరఫరాశాఖ మంత్రి అలెన్ ఫెర్ హాల్ నేడు కేంద్రరక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌ను కలిశారు. ఫెర్‌హాల్ వెంట ఆస్ట్రేలియా సరఫరాశాఖ కార్యదర్శి జి. ఎల్. నాట్ భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ జేమ్స్ ప్లిమ్‌సల్ ఉన్నారు. రక్షణమంత్రిని వీరు కలిసినప్పుడు రక్షణఉత్పత్తి మంత్రి కె. రఘురామయ్య, రక్షణశాఖ ప్రధానకారకదర్శి ఎస్, ఎస్. ఖేరా, రక్షణశాఖ కార్యదర్శి పి. వి. ఆర్. రావు అర్థిక రక్షణ సమన్వయశాఖ కార్యదర్శి ఎస్. భూతలింగం, సైనికప్రధానాధికారి జనరల్ జె.ఎన్. చౌదరి విమానదళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్ కలరు.

వీరి సమావేశం గంటసేపు జరిగింది.

గవర్నమెంట్ ట్రైనింగ్ కాలేజీ

స్వల్పకాలిక బి. యిడి కోర్సు విద్యార్థి సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, మే 30

బషీర్‌బాగ్‌లోని గవర్నమెంట్ ట్రైనింగు కాలేజీలోని స్వల్పకాలిక బి. యిడి కోర్సు విద్యార్థి సంఘానికి నిన్న జరిగిన యెన్నికలలో సంఘ నూతన కార్యవర్గానికి యీ దిగువ నారు యెన్నికైనారు.

అధ్యక్షులు శ్రీమతి టి- యం. యజ్‌దాని (కాలేజి ప్రిన్సిపాల్) ఉపాధ్యక్షులు శ్రీ యం. ఫాన్సిస్ ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎ. ధర్మారెడ్డి, ఎస్, పురుషోత్తమరావు, కోశాధికారి శ్రీ రాజ్‌మహమద్, తరగతి ప్రతినిధులు- శ్రీమతి బిల్ గ్రామి శ్రీ అహమదుల్లా సలహాదార్లు- శ్రీ వామన్‌రావు అంజుట్లీ, శ్రీమతి పామున్ని సాలేగ (అధ్యాపకులు)

ఉద్యోగులప్రావిడెంటు ఫండ్ పథకం

1963–64కు వడ్డీరేటు పెరుగుదల

న్యూఢిల్లీ, మే 30

సంవత్సరానికి వడ్డీరేటును 3 3/4 శాతంనుంచి 4 శాతానికి పెంచాలని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ యొక్క ధర్మకర్తల కేంద్ర మండలి చేసిన సిఫారసును కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది.

1963-64 సంవత్సరానికి ఈ వడ్డీని సభ్యుల అకౌంట్కు జమ చేస్తారు.

ప్రత్యేక రిజర్వ్ ఫండ్ పరిస్థితిని 1963 మేలో కేంద్ర ప్రభుత్వం, ధర్మకర్తల కేంద్ర మండలి పరిశీలించటానికి ముందుగా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ తాలూకు రిజర్వ్ అండ్ ఫోర్ఫిచర్ అకౌంట్ నుంచి రూ. 5 లక్షలు ప్రత్యేక రిజర్వ్ ఫండ్‌కు మార్చుటానికి. ధర్మకర్తల కేంద్ర మండలి సిఫారసు ప్రకారం కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది.

1960 సెప్టెంబరులో ఈ ప్రత్యేక రిజర్వు ఫండును యేర్పాటు చేశారు.

ఈ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సభ్యులు పనిచేస్తున్న సంస్థలు సహకార సంఘాలుగా యేర్పడటం ఫలితంగా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టం వాటికి అనువర్తించక పోవటంతో వారు ఈ ఫండుకు డబ్బు చెల్లించటం మానినట్లయితే, అట్టి వారి ప్రావిడెంట్ ఫండ్ ఎకౌంట్‌ను వెంటనే నిర్ణయించాలని కార్మిక, ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖ సూచించింది.

ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను భూసిస్తు బకాయిలవలే వసూలుచేయటానికి ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టంలోని నిబంధనల ప్రకారం వీలవుతుంది.

బకాయిపడ్డ యజమానులమీద ఈ నిబంధనల క్రింద దర్యాప్తు తీసుకోబడినాయి-

"కలెక్టర్ గ్రామములో స్త్రీ ఆత్మహత్య"

నిజాంసాగర్, మే 30

జిల్లా నిజామాబాద్ తాలుకా బాన్సువాడ లోగల కలెక్టర్ గ్రామములో ఒక స్త్రీ భర్త బాధ భరించలేక బావిలోపడ ఆత్మహత్య చేసుకొన్నది. పోలీసులు జాప్తా కార్యాయి జరిపినారని తెలుస్తున్నది.

50 ఏండ్ల స్త్రీ ఆత్మహత్య

ఇక్కడికి 8 మైళ్ళ దూరములోగల పిట్లం గ్రామములో 50 ఏళ్ళ వయస్సుగల ఒక స్త్రీ తన యొక్క దేహపరిస్థితి బాగులేనందువలన బావిలో పడి ఆత్మహత్య చేసుకొన్నదని చెప్పబడుచున్నది.

ఇదే గ్రామములో ఆరేటి భద్రయ్య పొముకరచి చనిపోయాడని తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు జరిపినారు.

అత్యవసర పరిస్థితిలో సాంకేతిక సిబ్బంది

న్యూఢిల్లీ, మే 30

"అత్యవసర పరిస్థితిలో సాంకేతిక సిబ్బంది" అనే అంశంపై ప్రణాళికా సంఘ సభ్యులు, కార్యదర్శి [illegible] ఈ దాంతో [illegible] చర్చిస్తారు.

బ్రిటన్ ఇచ్చే సైనిక సహాయంపై సంప్రదింపులు

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఇతరమంత్రిమండల సభ్యులతో టి. టి. కృష్ణమాచారి చర్చలు

లండన్, మే 30

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్, మంత్రిమండలిలోని ఇతర ముఖ్యులతో భారత రక్షణ మరియు రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నేడు పేర్వేరుగా చర్చలు సంప్రదించారు.

భారతదేశానికి సైనిక సామగ్రి సహాయాన్ని ఇవ్వడానికి ప్రెసిడెంట్ కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నాసువా సమావేశంలో అంగీకరించిన మీదట ఈ సహాయం వివరాల ఉభయ దేశాల నాయకులతో శ్రీ టి.టి. కృష్ణమాచారి చర్చిస్తున్నారు. కృష్ణమాచారి గత మంగళవారం యునైటెడ్ స్టేట్సునుండి లండన్ వచ్చారు. వీరి రాకకు ముందు భారత రక్షణశాఖ నిపుణులబృందం లండన్‌కువచ్చి సైనిక సహాయపు సాంకేతిక వివరాల సంప్రదింపుల జరిపి వెళ్ళింది. గ్రీతువారం భారత విదేశాంగశాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయి లండన్‌కువచ్చి బ్రిటిష్ ప్రభుత్వ అధికార్లతో ఈ ఆయుధ సామగ్రి సహాయానికి సంబంధించిన రాజకీయ అంశాలపై చర్చించివెళ్లారు.

శ్రీ కృష్ణమాచారి నేడు తొలుత బ్రిటిష్ కోశాధికారి రెజినాల్డు మాల్టింగుతో సంప్రదించారు. తర్వాత బ్రిటిష్ ప్రభుత్వ విమానశాఖ అధికారుల కలిశారు. బ్రిటిష్ కామన్వెల్త్ శాఖ కార్యదర్శి డంకన్ సాండ్స్ టి.టి. కృష్ణమాచారి గౌరవార్థం నేడు విందు ఇవ్వగా దీనికి బ్రిటిష్ సైనాధ్యక్షులు ఎరల్ మౌంట్ బాటెన్ హాజరైనారు.

నేటి మధ్యాహ్నం కృష్ణమాచారి రక్షణమంత్రి పీటర్ థార్నీక్రాఫ్ట్, విదేశాంగ కార్యదర్శి లార్డు హోంను, ఆ తర్వాత బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ను కలిశారు. కృష్ణమాచారి బ్రిటిష్ కోశాధికారితో జరిపిన అరగంట సమావేశంలో బ్రిటన్ ఇచ్చే సైనిక ఆర్థిక సహాయాన్నిగూర్చి మాట్లాడారు.

భారత రాయబారుల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, మే 30

అగ్నేయ ఆసియాలోని భారత రాయబారుల సమావేశం నేడు విదేశాంగ మంత్రి ముగింపు ప్రసంగంతో సమాప్తమయినది. నాలుగు రోజులుగా జరిగిన ఈ సమావేశానికి ప్రధాని నెహూరా హాజరయినారు. నేడు జరిగిన సమావేశపు చర్చలలో కేంద్ర హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి గూడా పాల్గొన్నారు.

400 బౌద్ధమత ప్రచారకుల నిరశనదీక్ష

సైగాన్, మే 30

పూజచేసుకునే స్వేచ్ఛఅన్నిమతాల సమానముగా చూడాలని కోరుతూ రాదాపు నాల్గువందల మత ప్రచారకులు ప్రచారణులు రెండు రోజుల నిరశనదీక్ష ప్రారంభించారు.

ప్రెసిడెంట్ దిన్‌దయమ్ క్యాథలిక్ మతానికి చెందినవాడు. ఇతని ప్రభుత్వముతో బౌద్ధభిక్షులకు అబ్బందిగా ఉన్నదని హుయ పట్టణంలో మే 8వ తేదీన జరిగిన సంఘటనలో పలువురు బౌద్ధభిక్షుకులు మరణించారని చెప్పబడుతున్నది.

విమాన ఛార్జీలలో పదిశాతం హెచ్చింపు

బొంబాయి, మే 30

ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ జూన్ మొదటి తేదీనుండి అన్నిరూట్లపై విమాన చార్జీలలో పదిశాతం హెచ్చింపునకు నిర్ణయించింది. ముందుగా టికెట్లు రిజర్వు చేసుకున్న వారు చార్జీల హెచ్చింపు మేరకు డబ్బుచెల్లించాలని కార్పొరేషన్ ప్రకటన తెలుపుతున్నది.

కనీసకార్యక్రమంపై ప్రతిపక్షాలు కలసిపనిచేయాలి

అప్పుడే దేశానికి విముక్తిఅని కృపలానీ-లోహియా లేఖ

న్యూఢిల్లీ, మే 30

కనీస జాతీయ కార్యక్రమ ప్రాతిపదికగా దేశంలోని ప్రతిపక్షాలన్నీ చేతులు తలుపాలని ఆచార్య కృపలానీ, డా॥ రామ్ మనోహర్ లోహియా నేడు కోరారు.

ఈ ఇద్దరు నేడు గంటసేపు సంప్రదించారు. జయప్రకాశ్ నారాయణనుగూడా రాజకీయాలలో ప్రవేశించి ఇష్ట కార్యక్రమము రూపొందించుటమరియు ప్రతిపక్షాల ఒక్కతాటిపైకి తెచ్చుటకు కృషిచేయుమని వీరు కోరగలరని భావింబడుతున్నది.

ఆచార్య కృపలానీ ప్రజలు ప్రతిపక్షాలు సన్నిహితముగా పని చేయునటుల ఒత్తిడి చేయాలని చెప్పగా ప్రత్యేక సమస్యలు లేక అంశాలపై తమకు ఆసక్తి లేక కమ్యూనిస్టులతో కలిసి పనిచేయుటకు అభ్యంతరము లేదని డాక్టరు లోహియా అన్నారు.

వీరు లోకసభకు ఎన్నికయిన సందర్భంగా అభినందించుటకు ఏర్పరచబడిన బహిరంగసభలో ఈ ఇరువురు నాయకులు ప్రసంగిస్తూ ప్రతిపక్షాలు ఐక్యం కావలసిన ఐక్యత నేడు అధికంగా ఉన్నదన్నారు. ఈ విధంగా ప్రతిపక్షాల ఐక్యపరుస్తేనే ప్రజల కోర్కెల సాధన సాధ్యం కాగలదని ఆచార్య కృపలానీ అన్నారు. "రాజకీయ బుద్ధికుశలతనుగాని లేక నేను చెప్పే మాటలను గాని నమ్మకండి. నేను చెప్పేది. అవిధంగా నేను కోరకండి. నేను. నా అంతరాత్మ చెప్పినవిధంగా చెప్తున్నాను" అని ఆచార్య కృపలానీ ప్రజల మధ్యలో చెప్పారు. నేడు ప్రజాసమస్యలు సన్నిహితం అయ్యేలా చేస్తేనే దేశానికి ముక్తి ఉన్నదన్నారు.

తాము పక్షతత్వవాదులతో చేతులు కలిపామని కాంగ్రెస్ ఆరోపిస్తున్నదని కాంగ్రెసు కమ్యూనిస్టులతో చేతులు కలిపితే అది తప్పుకాదాని అనిప్రశ్నించారు. తాము ఏ పార్టీ సహాయాన్ని కోరలేదని వారి అంత అవే సహాయమిస్తామని వచ్చాయన్నారు.

భారత దేశంలో పొగాకు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 30

ప్రపంచంలో పొగాకు అధికంగా ఉత్పత్తిచేసే దేశాలలో భారతదేశం మూడవది. మనదేశపుపొగాకు యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఎక్కువగా అమ్ముడవుతుంది. ఇండియాలో పొగాకు అధికంగా పండించే రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్. దీనితర్వాత గుజరాత్, మైసూర్ రాష్ట్రాలు పొగాకును అధికంగా పండిస్తాయి.

ఆక్యాబ్ రేవుకు తుఫానుతాకిడి

రంగూన్, మే 30

బంగాళాఖాతంలో ఈ మధ్య బయలుదేరిన తుఫానువల్ల బర్మాఉత్తర రేవు ఆక్యాబ్‌లో 250 ఇండ్లు వరదలకు లోనయినవి. ఉప్పెనవల్ల వందలాది ప్రజలు నిర్వాసులైనారు.

సలేమాలోని ప్రభుత్వకార్యాలయాలు దెబ్బతిన్నవి. ఈ ప్రాంతాలలో జనవనార పంటకు నష్టము వాటిల్లింది. ప్రాణనష్టము కలిగిన వార్తలు మాత్రం అందలేదు.

తూర్పు-పాకిస్తాన్‌లో తుఫాన్ మృతుల సంఖ్య 500 కు పెరుగుదల

ఢాక్కా, మే 30

తూర్పు పాకిస్తాన్‌లోని కోస్తా జిల్లాలు చిట్టకాంగు, నవఖాలి మరియు బోకిల్లా జిల్లాలోని కొన్ని భాగాలకి బుధవారం సాయంత్రం వీచిన తీవ్రమైనతుఫాను వల్ల తీవ్రమైన నష్టంకల్గింది. చిట్టకాంగు మరియు ఈ తుఫానుతాకిడికి గురైన ఇతర పట్టణాలుగ్రామాలలో కనీసం 500 మందైనా చనిపోయి ఉంటారని చాలా ఇళ్లు ఇతర ఆస్తిపాస్తులు నష్టమైఉంటాయని సమాచారం అందినది-

తుఫానుతాకిడికి గురైన ప్రాంతాలలో ఇళ్ళు రాకపోకలుతదితర సంబంధాలు పునరుద్ధరింపబడలేదు. ఈ ప్రాంతాలపై తిరిగివచ్చిన పాకిస్తాన్ విమానదళ విమానం ఒకటి తీవ్రమైన నష్టం వాటిల్లినదని తుఫానుతో పాటు ఉప్పెనగూడా వచ్చినదని ఇందువల్ల చాలా కొలనులు సముద్రంలో మునిగిపోయాయని 1960లో కల్గిన ఉపద్రవాన్ని ఈ తుఫాను జ్ఞప్తికి తెస్తున్నదన్న సమాచారాన్ని అందిచ్చినది, ఈ తుఫాను తొలుత కాక్సు బజారుకుతగిలినదట-

తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మొనమ్‌ఖాన్ నేటి ఉదయం కొందరు అధికార్లతో విమానంపై చిట్టకాంగు వెళ్ళారు. నిన్న వాతావరణం సరిగాలేనందున చిట్టకాంగుకు ఎట్టి విమానం వెళ్ళడానికి గూడా సాధ్యంకాలేదు.

గవర్నరు ప్రకటన

తూర్పు పాకిస్తాన్ గవర్నరు చిట్టకాంగ్ మరియు ఇతర కోస్తా ప్రాంతాలపై మూడుగంటలు విమానం ద్వారా పర్యటించిన మీదట ఈ తుఫానువల్ల కనీసం 500 మంది చనిపోయి ఉంటారని తెలిపారు. ఇంకా చాలా ప్రదేశాలు భూమార్గంగా సంబంధాలు లేకుండా పోయినవని పూర్తి సమాచారం అందవలసిఉన్నదని అన్నారునిరు.

గిరిపురాకు గూడా తుఫాను తాకిడి

ఈ తుఫాను తాకిడి గిరిపురాలోని దక్షిణ సబ్ డివిజన్ సాబ్రూమ్ మరియు బిలోనియా సబ్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలకు తగిలిది తుఫాన్‌వల్ల చాలా గుడిసెలు ధ్వంసమైనవి. బిలోనియాలోని 20 పడకలుగల ఆస్పత్రి టిన్నుకప్పు కొట్టుకోపోయింది. సాబ్రూమ్‌లో ప్రభుత్వ భవనాలు మరియు పాఠశాల భవనానికి నష్టం కలిగింది. అమర్‌పూర్‌లోని సబ్ట్రెజరీ బిల్డింగు

సహకార సంస్థలద్వారా వ్యవసాయానికి లభిస్తున్న ప్రోత్సాహం

సమితి ఆహార వ్యవసాయ సంస్థ బృందం పరిశీలన

న్యూఢిల్లీ, మే 30

సమితి ఆహార వ్యవసాయసంస్థ ఉన్నత అధికారిటీము నేడు కేంద్ర సహకారశాఖ ఉపమంత్రి ఎస్. డి. మిశ్రాతోకలసింది. ఈ బృందము శ్రీ మిశ్రాను కలసినప్పుడు భారతప్రభుత్వ సహకార శాఖ నున్నతాధికారులు గూడా ఉండిరి.

సమితి ఆహార వ్యవసాయసంస్థ బృందానికి వివిధ సహకారసంస్థల ద్వారా భారతీయ రైతులకు ఇవ్వబడే దీర్ఘకాలిక మరియు మధ్యకాలిక రుణాలు మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ సహకార సంస్థల సమస్యలు సహకార ఉద్యమ అభివృద్ధిలో రిజర్వుబ్యాంకుపాత్ర మున్నగు అంశాలు తెలుపబడినవి.

జూన్ నాల్గవ తేదీన ఈ ఆహార వ్యవసాయ సంస్థ బృందం కేంద్ర సహకార సమాజాభివృద్ధి శాఖమంత్రి ఎస్. కె. డే. ను కలుస్తుంది.

బ్రహ్మపుత్రానది వరదలు

గౌహాతి, మే 30

గడచిన 24 గంటలలో ఎగువ అస్సాములో కురిసిన తీవ్రవర్షంవల్ల బ్రహ్మపుత్ర దాని ఉపనదులుపొంగి ప్రవహిస్తున్నవి. బ్రహ్మపుత్రానది నీటిమట్టము ఈ 24 గంటలలో మూడు అడుగులమూడుఅంగుళాలు పెరిగింది.

ధాకర్ సేకు ఇంగ్లీషుప్రసంగాన్ని ఆకాశవాణి యీ నెల 31 వ తేదీ రాత్రి 8 గం॥ 40 ని. లకు ప్రసారంచేస్తుంది.

ఢిల్లీ "బి" పోస్టర్లపై ప్రసారమయ్యే యీ కార్యక్రమాన్ని [illegible] వారు [illegible] దాన్ని [illegible] చేస్తారు.

షక్కర్‌నగర్‌కు సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టరేటు సిబ్బంది మార్పు

కంపెనీ డైరెక్టర్ల నిర్ణయం

హైదరాబాద్, మే 30.

ఇక్కడగల నిజాం సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టరేట్‌లోని ముఖ్య సిబ్బంది బృందం నిజామాబాద్ జిల్లాలోని షక్కర్‌నగర్‌కు మార్చబడినది. కంపెనీ డైరెక్టరేట్ సిబ్బందిని కొంత ఫ్యాక్టరీస్థలానికి మార్చనిర్ణయించారు.

పబ్లిక్ విభాగపు కంపెనీల ప్రధాన కార్యాలయాల ఫ్యాక్టరీ స్థలానికి మార్చిన నిర్వహణా సమర్థత మరియు పర్యవేక్షణ సమగ్రమగలనని రాష్ట్రప్రభుత్వం ఈమధ్య సూచించినది. షక్కర్‌నగరులో హైదరాబాదు నుండి వెళ్ళు సిబ్బందికి 180 క్వార్టర్లు నిర్మింపబడుతాయి. ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు ఆఫీసుకొరకు గూడా సకల్పభవనం నిర్మింపబడుతుంది. ఈ నిమిత్తమై రు 10 లక్షలు ఖర్చుకాగలవు.

రేవా మహారాజా వద్దగల 8 తెల్లపులులు

నాల్గు ఢిల్లీ జూలాజికల్ పార్కుకు ఇవ్వబడగోరారం

న్యూఢిల్లీ, మే 30

రేవా మహారాజా వద్దగల [illegible] పులులు అనవసరంకనుకూడా [illegible] ప్రభుత్వ [illegible] మతియు రేవామహారాజా మధ్య ఒక ఒప్పందంకుదిరిది, ఈ మహారాజా వద్దగల తెల్లపులులు ఎనమిదింటిలో నాల్గు ఢిల్లీ జూలాజికల్ పార్కుకు మహారాజా కానుకగాఇస్తారు మిగతా నాల్గు పులుల తను వద్ద ఉంచుకొని అమ్మివేస్తారు. ఈ పులులకొనడానికి విదేశాలవారు మరియు ఆంధ్రప్రదేశ్ బెంగాల్ ప్రభుత్వాలు ఆసక్తిని చూపుచున్నవి.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పదవులు

ఇద్దరి రాజీనామాకు

ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి ఆదేశ

లక్నో, మే 30

అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి మహావీర్ ప్రసాద్ శర్మా (ఎం. పి.), బనారసీదాస్ ఉత్తరప్రదేశ్ సమాచార శాఖ మంత్రిని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పదవి మంత్రి వైదొలగవలసినదిగా కోరారు.

శ్రీ శుక్లా ఈ ఆదేశాన్ని అనుసరించి కార్యదర్శిత్వానికి రాజీనామా యిచ్చారు. బనారసీదాస్ తన మంత్రిత్వానికి రాజీనామాయిచ్చి కార్యదర్శిత్వాన్ని వదులుకొనినిర్ణయించారు.

శ్రీ వి. డి. సావర్కర్

బొంబాయి, మే 30

శ్రీ వి. డి. సావర్కర్ యొక్క విరిగినకాలిఎముకఆపరేషన్ విజయవంతముగా నేడు జరిగింది. నిన్నటిదినం ప్రమాదవశాత్తు వీరు పడిపోగా కాలి ఎముక విరిగిపోయిన సమాచారం పాఠకులు ఎరిగినదే.

ప్రకటన

స్టేటు బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

ప్రత్యేక చట్టం ప్రకారం ఇండియాలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది.

సభ్యుల బాధ్యత పరిమితమైనది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ మేనేజిమెంటువారు

కరీంనగర్ జిల్లా (ఆంధ్రప్రదేశ్)

మెట్‌పల్లి బ్రాంచీని

31-5-1963 శుక్రవారం నుండి

ప్రారంభించు చున్నట్లు ప్రకటించుటకు సంతసించు చున్నారు.

చందాపురంలో అగ్ని ప్రమాదం

దాదాపు 20 వేలవరకు ఆస్తినష్టం

(మా ప్రత్యేక విలేఖరి)

వనపర్తి, మే 30

ఇటీవలి సుమారు 6 వత్సరాల మేరలో నున్న చందాపురం గ్రామములో ఈ నెల 27వ తేదీన ఉదయము 30 గుడిసెలు, 3 గడ్డివాండ్లు పరశురామ పీఠయ్యాయని ఇటీవలి సమాచార మందింది. మొదట ఒక గుడిసెలోనున్న నిప్పుగాలి ప్రధానమై చుట్టుప్రక్కల గుడిసెలను గడ్డివాండ్లను వ్యాపించి దాదాపు రూ. 20 వేలవరకు నష్టమైందట. ప్రాణనష్టమేమియు జరుగలేదని తెలియుచున్నది.

వనపర్తి పరిసరాలలో తుఫాను గాలి

ఈనెల 26వ తేదీనుండి 28 వరకు వనపర్తి తదితర ప్రాంతాలలో పెను గాలి వీయుటచే గొప్పనష్టము సంభవించింది. యెన్నో గ్రామాలందు పూరిగుడిసెలు గాలివాకిడికి నష్టపడ్డాయి. ముమ్మాయిపల్లి మొదలగు గ్రామాలందు విపరీతనష్టము కలిగినది. ఇవటికి వర్తమాన మందింది. పెక్కుచోట్ల విద్యుచ్ఛక్తి స్తంభాలు కూలిపోయి తత్ఫలితంగుటవల్ల విద్యుచ్ఛక్తి కంతరాయము కలిగింది. 3, 4 రోజుల వరకు విద్యుత్తు లభించే అవకాశమే లేదని తెలియుచున్నది. వనపర్తి స్థానికంలో గత 4 రోజులనుండి విద్యుత్తు అసలే లేదు, సినిమాలకు మాత్రము ఇచటి పవర్‌హౌస్‌నుండి సరఫరా చేయుచున్నారు.

17 వేల మైళ్ళకు పైగా పాదయాత్ర

హైదరాబాదు, మే 30

హైదరాబాదునుండి ఢిల్లీకి, 1952-1955 మధ్య కాలంలో 9 పర్యాయములు పాదయాత్ర చేసిన మాజీ రెవిన్యూ ఆఫీసరు శ్రీ బోహరాబీ కవాస్‌జీ మెహోరా కాలినడక ద్వారా 17600 మైళ్ళు వయనించి నగరానికి తిరిగి వచ్చారు.

ఆయన తమ పాదయాత్రలో ఒరిస్సా, బీహార్, అస్సాం తదితర ప్రదేశాలను సందర్శించారు.

ప్రధాని బస ముందు స్వర్ణకారుల ప్రదర్శనలు

డిమాండ్లు ఆమోదింపబడేవరకూ సాగుతాయట

న్యూఢిల్లీ, మే 30

ప్రధాని శ్రీ నెహ్రూ బస ముందు ప్రాణాచారాలు పడి మే 21 నుండి ప్రదర్శనలు సలుపుతున్న 500 మంది స్వర్ణకారులు నిన్న ఒకరోజు ఉపవాస దీక్ష పాటించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ప్రదర్శనలు జరుపుతున్న స్వర్ణకారుల్ని కలుసుకోడము సాధ్యపడదని ప్రధాని కార్యాలయం నుండి తెలుపబడింది. తమ డిమాండ్లు ఆమోదింపబడేవరకూ స్వర్ణకారులు ఈ ప్రాణాచారాలు పడుతూనే ఉంటారట.

6వ సంయుక్త వారం

ఇది సాధారణ చిత్రం కాదు. కేవలం జీవిత సమస్యతో కూడినది.

అనుపమ ఫిల్మ్స్:

ఈడూజోడూ

(తెలుగు)

తా: ఉగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

కమల్ - హైదరాబాద్

రాజేశ్వర్ - సికిందరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

8 వ వారం:

శ్రీరామా వరంగల్ శ్రీప్రభాత్ నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
రా 12-54 పూ॥ భ 9-47
సా వ 5-45 మొ: 7-31 వరకు
(శాలివాహన శకము: 10-8-1885)
31-5-1963 శుక్రవారము

"అని చెప్పి నియతుండై విని, జనకనృపాలుండు కృతార్థజన్ముండయ్యెన్ మునేంద్రవర్య నీకే విని పించితిం దదితిహాస విధమేర్పడఁగన్".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

31 మే 1963

శుక్ర వారము

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

—(o)—

వెనుకట హైద్రాబాదు రాష్ట్రంలో యిప్పుడు తెలంగాణ ప్రాంతములో హెచ్. ఎస్. సి.

పరీక్షకు ఉన్నంత ప్రాధాన్యత, సందడి, సంరంభం మరే యితర పరీక్షకు లేదని చెప్పవచ్చును. ఇందుకు అనేక కారణాలను ఉదాహరించవచ్చును; హెచ్. ఎస్. సి. పరీక్ష విద్యార్థి జీవితములో ఒక మలుపువంటిది; హెచ్. ఎస్. సి. తో విద్యార్జన దశలో ఒక భాగము పూర్తి అయినట్లు. విశ్వవిద్యాలయములో ప్రవేశించి ఉన్నత విద్యలను అభ్యసించడానికిగాని లేక జీవిత రంగములో ప్రవేశించి ఉద్యోగాలను సంపాదించడానికిగాని హెచ్. ఎస్. సి. కనీస అవసరము. ఈ కారణాలన్నిటితోపాటు హెచ్. ఎస్. సి. పరీక్షకు కూర్చునే విద్యార్థుల సంఖ్యగూడ పైన ఉదాహరించిన సందడి సంరంభానికి కారణమని చెప్పవలెను. ఇటీవల హెచ్. ఎస్. సి. కి బదులుగా బహుళార్థక కోర్సులు (పన్నెండవ తరగతి) ప్రారంభించబడినవి. ఇందువలన హెచ్. ఎస్. సి. విద్యార్థుల సంఖ్య కొంత తగ్గినదని చెప్పవచ్చును. కాని వ్యయప్రయాసల దృష్ట్యా అన్ని ఉన్నత పాఠశాలలలోను బహుళార్థక కోర్సులు ప్రవేశపెట్టబడలేదు. అందుచేత హెచ్. ఎస్. సి. పరీక్ష ప్రాధాన్యత యథాప్రకారముగనే కొనసాగుచున్నది.

మొన్నటి మార్చి హెచ్. ఎస్. సి. పరీక్షలో యెన్నడు లేనంత అధికమైన సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మార్చి పరీక్షకు కూర్చున్న 22,552 అభ్యర్థులలోను 10,276 మంది ప్రయివేటు విద్యార్థులు. పరీక్షకు కూర్చున్న వారిలో 4976 మంది పాఠశాల విద్యార్థులు, 2952 ప్రయివేటు విద్యార్థులు ఉత్తీర్ణులు కాగలిగినారు. అంటే పాఠశాలలనుండి నేరుగ పరీక్షకు కూర్చున్న అభ్యర్థులలో నూటికి 40.4 మంది మాత్రమే ఉత్తీర్ణులు కాగలిగినారు; నూటికి 59.6 మంది విద్యార్థులు పరీక్షలో తప్పిపోయినారు. పరీక్షలో తప్పిపోయిన వారి సంఖ్యతో ఉత్తీర్ణులైన వారి సంఖ్యను పోల్చినప్పుడు నిజముగా మన పరీక్షల సరళిపట్ల విచారము కలుగక తప్పదు. అంతకు ముందు సంవత్సరాలయందు హెచ్. ఎస్. సి. పరీక్ష ఫలితాలు యీ మాత్రము గూడ లేవు కనుక యీసారి పరీక్షా ఫలితాలపట్ల సంతోషమును ప్రకటించవలసినదే. కాని ఉత్తీర్ణత పొందిన వారి సంఖ్య ఉత్తీర్ణులు కాని వారి సంఖ్య కంటెను యెక్కువ ఉన్నప్పుడే పరీక్షా ఫలితాలు, విద్యార్థుల కృషి పాఠశాలలయందు విద్యాస్థాయి ప్రోత్సాహకరముగా నున్నవని చెప్పవచ్చును.

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలను పరిశీలించినపుడు మరొక విషయము మన దృష్టిని ఆకర్షించుచున్నది; యీసారి పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులు రాజధానీ నగరములోని ప్రయివేటు పాఠశాలలకు చెందినవారు. మొదటి యిద్దరు విద్యార్థులు మిషనరీ పాఠశాలవారు. ఈ పాఠశాలల కృషిని అభినందించక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలయందు చదువు సరిగా సాగదన్నది సర్వత్రా వ్యాపించియున్న అనుమానము. తల్లిదండ్రులు తమ పిల్లవాండ్లను ప్రయివేటు పాఠశాలలలో చేర్చడానికి చూపే పరితాపము, చేసే ప్రయత్నము రోజు రోజుకు యెక్కువగుచున్నవి కాని తగ్గుటలేదు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి యింకను దిగజారిపోవుట యెంత మాత్రమును మంచిది కాదు. సమయము మించిపోకముందే ప్రభుత్వ పాఠశాలలలోని విద్యా స్థాయిని చక్కబరచడానికి ప్రభుత్వ విద్యాశాఖ తగిన చర్యలను తీసుకొనగలదని ఆశించుచున్నాము.

జూన్ 2 నుండి 11 వరకు డా॥ రాధాకృష్ణ అమెరికా పర్యటన

వాషింగ్టన్, మే 30

భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ రెండు దినాల మకాంపై జూన్ 8 వ తేదీ సోమవారం నాడు వాషింగ్టన్ వచ్చినప్పుడు సంపూర్ణమైన సైనిక గౌరవాలతో వైట్ హౌస్ ఉద్యాన ప్రదేశంలో సలాంధ నముగా ప్రెసిడెంట్ కెన్నెడీ స్వయముగా ఎదురువచ్చి స్వాగతమిస్తారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జూన్ 2 నుండి 11 దినాలపాటు అమెరికాలో అధికారపర్యటన జరుపనున్నారు.

వాషింగ్టన్‌లో ఉండే రెండు రోజుల్లోను కెనడీ-రాధాకృష్ణలు రెండు సార్లు కలుసుకుంటారు. జూన్ 4 న సంయుక్త ప్రకటన వెల్వడుతుంది.

జూన్ 5 న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఫిలడెల్ఫియా వెళ్ళి అక్కడ గౌరవ పౌరసత్వం స్వీకరిస్తారు; అదే రోజున ప్లారిడా వెళ్తారు. జూన్ 6 న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ కేప్ కానవరల్ వెళ్ళి అమెరికా క్షిపణి ప్రయోగ విశేషాలను తిలకిస్తారు.

ఆయన డెన్వర్, కాలొరోడో, లాస్‌ఏంజల్స్ కూడా వెళ్తారు. లాస్ ఏంజల్స్‌లో రాష్ట్రపతి ఫిలిం స్టూడియోను డిస్నీలాండును సందర్శిస్తారు. కాలిఫోర్నియా, న్యూయార్కులను కూడా సందర్శించిన పిమ్మట జూన్ 11 న రాష్ట్రపతి లండన్ వెళ్తారు. న్యూయార్కులో డా॥ రాధాకృష్ణ సమితిలోని అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్‌తో చర్చిస్తారు.

ఆస్ట్రేలియా సాంకేతిక నిపుణుల బృందం

భారతదేశ పర్యటనకు రానున్నదట

న్యూఢిల్లీ, మే 30

భారతదేశంలోని రక్షణ ఉత్పత్తి వ్యవస్థల్ని సందర్శించేందుకు ఆస్ట్రేలియా నుండి ఒక సాంకేతిక నిపుణుల బృందం రానున్నట్లు తెలుస్తున్నది.

భారతదేశంలో మూడు దినాల పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా సప్లయిశాఖ మంత్రి అలెన్ ఫెయిల్‌హాల్ యీ విషయం నిన్న ప్రస్తావించాడు.

భారతమంత్రి శ్రీ టి.టి కృష్ణమాచారి ఆస్ట్రేలియా పర్యటనకు ఆహ్వానించి యీ ఆస్ట్రేలియా సాంకేతిక నిపుణుల బృందం భారత పర్యటన ఉద్దేశించబడిందట.

యుద్ధ విరమణకై బ్రిటన్, రష్యా విజ్ఞప్తి

లావోస్ పక్షాలన్నింటినీ కోరుతూ ప్రధాని సౌవన్న ఫౌమాకు సందేశం

లండన్, మే 30

లావోస్‌లో యుద్ధవిరమణను అమలు పరచవలసిందిగా ఉభయ పక్షాలవారికీ బ్రిటను, రష్యాలు నిన్న ఒకవిజ్ఞప్తి చేశాయి. లావోస్ తటస్థ వర్గ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాకు పంపిన సంయుక్త సందేశంలో బ్రిటను, రష్యాలు యుద్ధవిరమణ విజ్ఞప్తి కావించాయి.

లావోస్ వ్యవహారముపై 1962లో జరిగిన జెనీవా సమావేశపు సహాధ్యక్షులైన లార్డుహోం, ఆండ్రీ గ్రోమికోలు ఈ సందేశ విజ్ఞప్తిని నిన్న లావోస్ ప్రధానికి పంపారు.

లావోస్‌లో శాంతి, సామరస్యం, కచ్చితమైన తటస్థ విధానము ఉండాలంటూ తటస్థ వాదపక్షము కోరడము బహుళాంశసమంజసమని ఉభయదేశాల విదేశాగమంత్రులూ ఆమోదించారు. తమ సందేశాన్ని లావోస్‌లోని అన్ని పక్షాలవారికీ తెలియజరిచి ఇకనీదట ఏమాత్రము ఆలస్యము జరుగకుండా ప్రిన్స్‌సౌవన్న ఫౌమా ప్రతిపాదించిన ప్రదేశ మేదైనా సరే అంగీకరించి అక్కడ కలిసి చర్చించుకొని ఒక ఒప్పందానికి రావాల్సిందని తాము విజ్ఞప్తి చేసినట్లు తెలుపాలనికూడా బ్రిటను, రష్యాలు లావోస్ ప్రధానినికోరాయి.

బ్రిటన్, రష్యాలు కలిసి యుద్ధ విరమణకు పూనుకోవలసిందిగా సంయుక్త విజ్ఞప్తి కావించినందుకు లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా హర్షం ప్రకటించాడు. యీ విజ్ఞప్తి పత్రాన్ని తీసుకొని వియంటైనులో ఉన్న రవాణాశాఖామంత్రి (వామపక్ష వ్యక్తి) నేడు పాథెట్ లావో కేంద్రము ఖాంగుఖేకు ప్రయాణమవుతాడట.

యుద్ధవిరమణ ఒప్పందం చర్చలకు రాయలిస్టుల రాజధాని లువాంగు ప్రభాంగుకాని తటస్థవాద సైనికాధిపతి కాంగ్లీ కేంద్రస్థానం కాంగుఫాన్‌లను స్థానాలుగా లావోస్ ప్రధాని సూచించాడు. చర్చలు తమ కేంద్రమైన ఖాంగుఖేలో జరగాలని పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సౌవన్న వాంగు పట్టుపడుతున్నాడు.

జాంజిబారులో జులై 8న ఎన్నికలు

సైరోబి, మే 30

జాంజిబార్‌లో జులై 8న ఎన్నికలు జరుగుతాయని తెలుస్తున్నది. ఈఎన్నికలు జులై 8నుండి వారరోజులపాటు జరుగుతాయట.

జాంజిబారులో ఎన్నికలకు రెండు వారాలు ముందుగానే స్వయం పాలధికారం ఇవ్వబడగలదని గతఏప్రిల్‌లో కామన్ వెల్తుకార్యదర్శి డంకన్ శాన్స్ ప్రకటించి ఉన్నాడు కాబట్టి జాంజిబారుకు జూన్ 28ననే స్వయం పరిపాలన లభించగలదన్నమాట.

జాంజిబారులో 8 లక్షల జనాభా ఉంది. ఎన్నికల సమయంలో ప్రశాంతతను పరిపోషించడానికి ఈనెల లోనే సైరోబివద్దగల బ్రిటిష్ సేనల్ని జాంజిబారు పంపిస్తున్నారు

క్రిందటిసారి ఎన్నికలలో జాంజిబారులో కొట్లాటలు సభంవించి 70మంది చనిపోయారు.

జోగిపేటలో పంచదారకు కటకట

కిలో రు. 2 న్నరకు అమ్ముడు పోతున్నదట

జోగిపేట, మే 30

మెదకుజిల్లా అందోల్ తాలూకాలో పంచదార దొరకక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుస్తున్నది. అందోల్, స్థానికంలో యీ కారణముగా టీ ధర పెరిగిపోయింది. మిఠాయి వ్యాపారస్తులకు చక్కెర దొరకడంలేదు. బీదప్రజల స్థితి ఇక చెప్పనవసరంలేదు. మొహర్రంపండుగ సందర్భంగా ముస్లింలకు చక్కెర కొరత తీర్చాలని మహ్మద్ సర్దారు జోగిపేట తహసిల్దారువద్దకు రాయబారము వెళ్ళారు. ఇక్కడ చక్కెర చీకటిబజారులో రు. 2 న్నరకు కిలో అమ్ముతున్నారట. నారాయణ్‌ఖేడ్ తాలూకాలోని సింగపూరు గ్రామప్రజలుతమకుచక్కెర దొరకడంలేదని తహసిల్దారుకు మొరపెట్టుకున్నారు.

(మా. వి.)

జూను 1న బహుమతిబాండ్లడ్రా

హైదరాబాద్, మే 30

మూడునెలల కొకసారిగా 12 వ పర్యాయం జరుగుతున్న బహుమతి బాండ్ల డ్రా జూన్ 1 న ఉదయము 9 గంటలకు పబ్లికు గార్డెన్స్‌లోని జూబ్లీహాల్లో జరుగుతుంది. ఈ డ్రాలో 100రూపాయల విలువగల "బి"వరుస, 5 రూపాయల విలువగల "ఎఇ" వరుస బాండ్లు ఉంచబడుతాయి.

ప్రాంతీయ విద్యుచ్ఛక్తి సంస్థల యేర్పాటు

ప్రత్యేక సంఘం సిఫార్సులకు ప్రభుత్వ సమ్మతి

న్యూఢిల్లీ, మే 30

మండల విద్యుచ్ఛక్తి గ్రిడ్డులకు పథకాలువేసి నిర్వహించటానికిగాను ప్రాంతీయ సంస్థలను స్థాపించటానికై కేంద్ర ప్రభుత్వము త్వరలోనే ఒక చట్టాన్ని తయారు చేయవచ్చును. చివరకు దేశమంతటికీ కలిపి ఒకే గ్రిడ్డును ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం.

ప్రాంతీయ సంస్థ యేర్పాటు, విధులనుగురించి సూచించటానికై ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సంఘంచేసిన సిఫారసులను ప్రభుత్వం అప్పుడే సమ్మతించింది. కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘం ప్రణాళిక రచనసంఘంవేర్వేరు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులుదామోదర్ లోయ కార్పొరేషన్ ఢిల్లీ ఎలెక్ట్రికు సప్లయ్ అండర్ టేకింగు భారతదేశపు ఎలెక్ట్రిసిటీ అండర్ టేకింగ్సు సమాఖ్య- వీటి తాలూకు ప్రతినిధులు ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

ఈసంఘంచేసిన సిఫారసులను అనుసరించే ఈ చట్టం గూడా వుండగలదని అంచనా. ప్రాంతీయ సంస్థలను యేర్పాటు చేయటానికి దేశాన్ని ఏడు మండలాల క్రింద విభజించాలని ఈ సంఘం సిఫారసు చేసింది. పశ్చిమ కనుమల ప్రాంతం, తూర్పు కనుమల ప్రాంతం, సాత్పుర ప్రాంతం, పశ్చిమ హిమాలయాలు, మధ్యహిమాలయ ప్రాంతం, తూర్పు హిమాలయ ప్రాంతము, అస్సాం ప్రాంతం అన్నవే ఆ ఏడుమండలాలూను. పశ్చిమ కనుమల ప్రాంతంలో దక్షిణ ఆంధ్ర, తూర్పు కనుమల ప్రాంతాలో ఉత్తర ఆంధ్ర వుంటాయి.

ప్రాంతీయ ప్రాతిపదికమీద విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పథకాలను తయారు చేస్తే అవి చాలా లాభసాటిగా వుండగలవని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మతించాయి. ఐరోపా దేశాలు కొన్నింటిలో ఈ పద్ధతి అమలులో వుంది. కేరళ, మైసూరు, మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్‌లలోని నాలుగు విద్యుచ్ఛక్తి వ్యవస్థలను కలిపి సమన్వయ పద్ధతిని నిర్వహిస్తే 265 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అదా కాగలదు. దీనివలన డబ్బు కూడా బాగా పొదుపు అవుతుంది. తూర్పు ప్రాంతంలో గూడా పరిస్థితి యిలాగే వుండగలదు.

తన ఉద్దేశాలు విఫలమైనట్లు అయూబ్ ఖాన్ ఒప్పుకోలు

అందుకే తాను రాజకీయ పక్షంలో చేరానని వెల్లడి

రావల్పిండి, మే 30

ప్రాతిపదిక ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ ఏర్పాటుచేయడానికి తాను కావించిన కృషి విఫలమైనట్లు పాకిస్తాను అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఒప్పుకున్నారు.

ప్రాతిపదిక ప్రజాస్వామ్యాన్ని గురించి నిన్న లాహోరులో జరిగిన గోష్ఠిలో మాట్లాడుతూ అయూబ్ ఖాన్ ప్రాంతీయ జాతీయ అసెంబ్లీల స్థానవద్దకు వచ్చేసరికి తనసిద్ధాంతము దెబ్బతిన్నదన్నాడు.

పార్టీరహిత రాజకీయ వ్యవస్థను ప్రజలామోదించినట్లయితే తనసిద్ధాంతము విజయవంతమయ్యేదని కూడా అయూబ్ ఖాన్ అన్నాడు. ప్రజలకు నిజంగా ఉత్తమవిధానమే కావలసి ఉంటే తనమాట వినాల్సిఉంటుందని కూడా ఆతడన్నాడు.

తాను అనుకున్న పద్ధతికి ప్రజలు కలిసిరానందున ప్రజలు కోరుకున్న పద్ధతి ప్రకారమే తాను పడువదగిచి వెంటనే ఒక రాజకీయపక్షంలో సభ్యత్వము స్వీకరించానని అయూబ్ ఖాన్ వెల్లడి చాడు.

అవాంతర పరిస్థితిలో జరిగిన ఉప ఎన్నికలు: ఒక సమీక్ష

మనదేశంలో ఇప్పుడు విపత్కర పరిస్థితి ఏర్పడిందన్న విషయం అందరూ ఎరిగినదే. కాని అటు లోక్‌సభలోనూ, ఇటు రాష్ట్ర శాసన సభలలోనూ ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు మాత్రము ఈ పరిస్థితి ప్రతిబంధకం కాలేదు. గడిచిన 3 మాసాలలోనూ ఏడు లోకసభ స్థానాలకి, వేరు వేరు రాష్ట్ర శాసన సభలలో ముప్పయొక్క స్థానాలకి ఉప ఎన్నికలు జరిగాయి.

జరిగిన ప్రచారపు మోతాదునుబట్టి చూసినా అని రేకెత్తించిన ఉత్సాహోత్సుకులను బట్టి చూసినాకూడా ఈ ఉప ఎన్నికలు నిరుటి సాధారణ ఎన్నికల కంటే ఏమీ తీసిపోలేదు. ఇటీవలదైనా వారి దాడి జరిగింది కదా అని మనం బెదిరిపోనూలేదు. ప్రజాస్వామిక వ్యవస్థపట్ల మనకు ఉదాసీన భావం కలగనూ లేదు.

ఈ ఉప ఎన్నికల ద్వారా భర్తీ అయిన లోకసభ స్థానాలు ఏడింటిలోనూ మూడు కాంగ్రెస్‌కి లభించాయి. స్వతంత్ర పార్టీకి రెండూ, సోషలిస్టు పార్టీకి ఒకటీ, ఇండిపెండెంటుకి ఒకటి దక్కాయి. కాంగ్రెసు గెల్చుకున్న మూడు స్థానాలలోనూ ఒకటి లోగడ జనసంఘానికి చెందింది. ఇదే విధంగా స్వతంత్ర పార్టీ ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. మరో స్థానాన్ని కాంగ్రెస్ నించి చేజిక్కించుకుంది. సోషలిస్టు అభ్యర్థి, ఇండిపెండెంటూ కూడా కాంగ్రెస్‌కు ఉంటూన్న స్థానాలనే గెల్చుకున్నారు. అంటే, తతా తతా కాంగ్రెస్ పార్టీ లోకసభలో 2 స్థానాలను కోల్పోయింది. ప్రాంతాల వారీగా చూసుకుంటే కాంగ్రెసు గెల్చుకున్న స్థానాలు ఇటుమహారాష్ట్ర మొదలు అటు మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌ల వరకూ ఉన్నాయి. స్వతంత్ర పార్టీబలం గుజరాత్‌లోనే వ్యక్తమయింది. పోలయిన వోట్ల సంఖ్యనుబట్టి చెప్పాలి అంటే కాంగ్రెస్ పార్టీ యీ ఉపఎన్నికలలో ఒకలక్షవోట్లనుకోల్పోయింది. నిరుడు సాధారణ ఎన్నికలలో ఈఏడు లోక్‌సభ స్థానాలకిగాను కాంగ్రెస్‌కి ఆరు లక్షల 80 వేల దాకా వోట్లు పడ్డాయి. అలాంటిది ఈ సారి అయిదు లక్షల 80 వేల వోట్లు మాత్రమే గిట్టుబాటయినాయి. స్వతంత్రపార్టీ విషయములో యిలాంటి పోలికకు ఆస్కారములేదు. ఎందుచేతనంటే సాధారణ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ పోటీలేనిది. జనసంఘము ఈ సారి మొత్తం ఎనభై వేల వోట్లను కోల్పోయింది.

ఇక రాష్ట్ర శాసన సభలకు జరిగిన ఉపఎన్నికల విషయములో మొత్తము స్థానాలు ముప్పయ్యొక్కటిలోనూ ఇరవయ్యొక్కటి కాంగ్రెస్‌కి దక్కాయి. వీటిలో నాలుగు లోగడ ఇతర పార్టీలకు చెందినవి. ఈ నాలుగు ఇదివరకు జనసంఘం, స్వతంత్ర కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల ప్రతినిధులు గెల్చుకున్నవి. యివికాక, లోగడ ఇండిపెండెంట్ల వశమయిన రెండు స్థానాలుకూడా యీసారి కాంగ్రెస్‌కి లభించాయి. కాంగ్రెసు ప్రతినిధులు ఈ ఉపఎన్నికలతో ఆంధ్ర ప్రదేశ్, కేరళ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ శాసన సభలలో స్థానాలు గెల్చుకున్నారు. కాంగ్రెసు ఈ సారి మూడు స్థానాలను కోల్పోయింది. ఈ మూడు ప్రజాసోషలిస్టు అభ్యర్థులకి దక్కాయి. ఇవిమధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరులలో ఉన్నాయి. అంటే కాంగ్రెస్ ఈ ఉప ఎన్నికలలో నికరంగా మూడు స్థానాలను గెల్చుకున్నది. మిగతా పద్దెనిమిది నియోజక వర్గాలలోనూ కాంగ్రెస్ పరిస్థితి మారలేదు.

ఇన్ని ఉపఎన్నికలు వరసగా జరగడమూ అంటే కొద్ది ఎత్తున సాధారణ ఎన్నికలు జరిగినట్టే భావించుకోవచ్చు. రెండే రెండు పార్టీలు పనిచేస్తున్న సందర్భంలోనైతే ఇలాంటి ఉపఎన్నికల వల్ల ఎంతో దుమారము చెలరేగేది. కాని, కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా అనేక పార్టీలు నిలబడటంతో ఈ ఉప ఎన్నికలకి రాజకీయ ప్రాముఖ్యం చాలా వరకూ సన్నగిల్లిపోయింది. అనేక సందర్భాల్లో స్థానిక వ్యవహారాలు ప్రాధాన్యం వహించాయి. సాధారణ ఎన్నికలలోనయితే దేశం మొత్తంమీద సరిఅయిన విధంగా ఏర్పాటైఉండి జాతీయ దృక్పథంగల పార్టీ ఏదైనా వర్గసంబంధమయిన లేదా పాతికమైన వ్యవహారాలను అడుగున పడవేయగల స్థితిలో ఉంటుంది. కాని, ఉపఎన్నికల్లో అందులోనూ పోలికలు ఏవీలేని అనేక పార్టీలు రంగంలో ఉన్నప్పుడు ఏవో కొన్ని కొన్ని ప్రయోజనాల కోసము పాకులాడే వారిది పైచేయి కావచ్చు. జాతీయ దృక్పథం అనేది తెరమరుగు కావచ్చు.

ఫక్తూనిస్థాన్ సమస్య ఇక లేదట

ఆఫ్గనిస్థానుతో ఒప్పందం కుదుర్చుకొనివచ్చిన పాక్ విదేశాంగ మంత్రి ప్రకటన

రావల్పిండి, మే 30

"ఫక్తూనిస్థాన్ సమస్య అటూ ఇప్పుడేమీ లేదు. పాకిస్థాన్‌కు సంబంధించినంత వరకూ అటువంటి వ్యవహారంలేదు" అని పాక్ విదేశాంగ మంత్రి జడ్.ఏ. భూట్టో నేడిక్కడ అన్నాడు.

ఆఫ్‌గనిస్థాన్‌తో తిరిగి దౌత్యసంబంధాలు ఇతర సన్నిహితత్వాలూ ఏర్పాటుచేసుకోవడానికి ఒప్పందము మీద సంతకాలుపెట్టి నేడు తిరిగివచ్చిన పాక్ విదేశాంగ మంత్రి భూట్టోను విమానాశ్రయంలో విలేఖరులుప్రశ్నించగా "ఇప్పుడు పాకిస్థాన్, ఆఫ్‌గనిస్థాన్‌ల మధ్య సమస్య ఏమీలేదు"అని జవాబిచ్చాడు.

డ్యూరాండ్ రేఖను పాకిస్థాన్ ఆఫ్‌గనిస్థాన్‌ల మధ్య సరిహద్దు రేఖగా ఎన్నడూ ఆఫ్‌గనిస్థాన్ ఆమోదించలేదనీ ఇప్పుడు కుదిరిన ఒప్పందం ఎలా ఉన్నప్పటికీ ఉభయదేశాల మధ్య ఫక్తూనిస్థాన్ సమస్య అలాగే ఉందనీ నిన్న ఆఫ్‌గన్ సమాచార మంత్రి సయ్యదు కాశిం రష్తియా కావించిన ప్రకటనను విలేఖరులు ప్రస్తావించారు.

ఆఫ్‌గన్ ప్రభుత్వానికేమైనా ఆలాంటి అభిప్రాయాలుంటే ఉంచుకోవచ్చు. పాకిస్థాన్‌కు సంబంధించినంత వరకూ మాత్రం సమస్య ఏమీలేదు" భూట్టో జవాబిచ్చాడు.

ఇరాన్ మధ్యవర్తిత్వ కృషితో ఆఫ్‌గనిస్థాన్-పాకిస్థాన్ మధ్య మే28న ఒప్పందం కుదిరింది. దీని ప్రకారము వీలున్నంతత్వరగా ఉభయదేశాలూ దౌత్య సంబంధాల ఏర్పాటు చేసుకుంటాయి. ఉభయ దేశాలమధ్యా 1961 లో సంబంధాలు చెడిపోయాయి. వాటి పునరుద్ధరణకు ఇరాన్ రాజు ప్రయత్నించినందుకు ధన్యవాదాలర్పించబడ్డాయి. ఈ ఒప్పందంవల్ల ఆఫ్‌గనిస్థాన్ తటస్థ విధానం మారలేదని నిన్న ఆఫ్‌గన్ సమాచార మంత్రి కూడా ప్రకటించాడు. ఈ ఒప్పందములో ఫక్తూనిస్థాన్ ప్రస్తావన ఏమీ లేదు.

మేజర్ హెచ్. బి. దేశపాండే

న్యూఢిల్లీ, మే 30

లండన్ మెటలర్జిస్టుల సంస్థలో 1962 నుండి గౌరవ సభ్యుడుగా భారత మెటలర్జిస్టు మేజరు హెచ్. బి. దేశపాండే చేర్చుకోబడ్డారు. ఈ గౌరవ సభ్యత్వము లభించిన తొలి భారతీయుడీయనే. మునుపు మేజర్ దేశపాండే బి. ఎస్. రైల్వే చీఫ్ మెటలర్జిస్టుగా ఉండేవారు.

జనాభా పెరుగుదల దృష్ట్యా ప్రపంచ ఆహార పరిస్థితి

న్యూఢిల్లీ, మే 30

ఇటీవలి సంవత్సరాలలో ముందెన్నడూ అనుకోనంతగా ప్రపంచ జనాభా పెరగడంలో ప్రమాణములో అయితేనేమి, ఆహారం విషయములో అయితేనేమి ఆహారం సరఫరా ఒక పెద్దసమస్య అయ్యింది. ఈ సమస్యను గురించి సమీక్షించే నిమిత్తము 1946లో ఆహార, వ్యవసాయ సంస్థ అప్పటికి ప్రపంచజనాభాలో 90 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహించే 70 దేశాల నుంచి సేకరించిన వివరాలు ప్రాతిపదికగా ప్రపంచ ఆహార పరిస్థితికి సంబంధించి మొట్టమొదట సర్వే నిర్వహించింది. ప్రపంచములో విస్తృత ప్రాంతాలలో ఆహారము సరఫరాలు చాలినంతగా లేవని ఆ సర్వే మూలముగా విదితమైంది.

ఆహార వ్యవసాయ సంస్థ ప్రపంచ ఆహార పరిస్థితికి సంబంధించిన రెండవ సర్వే 1952 లో నిర్వహించింది. మొదటిసర్వేకంటె రెండవసర్వే మూలముగా ఎక్కువ వివరాలు తెలిశాయి. ప్రపంచ ఆహార పరిస్థితి మరితక్కువగా తెలిసింది. వయస్సు, స్త్రీ, పురుష భేదం, బరువు, భౌగోళిక పరిస్థితులు, వీటినన్నింటినీ పరిగణనలోకి తీసుకొని చూస్తే మొత్తం ప్రపంచ జనాభాలో దాదాపు 60 శాతం ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో ఆహార సరఫరాలు చాలిన మేరకు లేవనీ, వారికి కనీసం రోజుకు 2200 కేలోరీల ఆహారం కూడా అందలేదనీ ఈ సర్వేనుబట్టి తెలిసింది.

ప్రపంచ ఆహార పరిస్థితికి సంబంధించిన మూడవ సర్వే ఈ సంవత్సరము జూన్ మాసంలోజరిగే ప్రపంచ ఆహార వ్యవహారాల మహాసభాసమావేశాలకు చాలా ముందుగానే పూర్తి అయ్యింది. ఈ సర్వేనుబట్టి బాగా అభివృద్ధిచెందని దేశా

నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల) పథకం 1963

నిర్బంధ డిపాజిట్ పథకపు చట్టము 1963 (1963 యొక్క 21) లోని 6వ సెక్షను ద్వారా లభించిన అధికారముల నుపయోగించి కేంద్ర ప్రభుత్వము ఈక్రింది పథకాన్ని రూపొందించుచున్నది:

1. క్లుప్తముగా దాని పేరు, ప్రారంభమగు తేదీ మరియు అది ఎవరికి వర్తిస్తుందో ఆ వివరాలు:

(1) ఈ పథకాన్ని నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల) పథకము, 1963 అంటారు.

(2) ఇది 1963 జూలై 1వ తేదీ నుండి అమలులోనికి వస్తుంది.

(3) ఈ పథకము సాలినా జీతము ద్వారా వచ్చే ఆదాయము పదిహేను వందల రూపాయలు లేక అంతకుమించిగాని వుండి, ఆదాయపు పన్ను చట్టము 1961 (1961 యొక్క 43) ప్రకారం పన్ను చెల్లించ నవసరములేని వారైయుండి, పై నిర్బంధ డిపాజిట్ పథకపు చట్టము యొక్క 2వ సెక్షనులోని (డి) క్లాజుతో పేర్కొనబడిన ఉద్యోగులందరికీ వర్తిస్తుంది,

2. వివరణలు:

ఈ పథకములో ఆయా సందర్భముల ననుసరించి వేరు విధముగా పేర్కొనబడి వుండని యెడల.

(ఎ) "ఎకౌంటు" అనగా ఈ పథకముక్రింద నిర్బంధ డిపాజిట్ ఎకౌంటు అన్న మాట;

(బి) "చట్టము" అనగా నిర్బంధ డిపాజిట్ పథకపు చట్టము 1963 (1963 యొక్క 21);

(సి) "డిపాజిట్ చేసిన వ్యక్తి" అనగా ఈ పథకము క్రింద సొమ్ము డిపాజిట్ చేసిన వ్యక్తి లేక ఎవరి తరఫున సొమ్ము డిపాజిట్ చేయబడునుండో ఆ వ్యక్తి;

(డి) "డిపాజిట్ ఆఫీసు" అనగా

(i) హెడ్ పోస్టాఫీసు-లేక సేవింగ్స్ బ్యాంకు వ్యాపారాన్ని నిర్వహించే డిపార్టుమెంటు సబ్ పోస్టాఫీసు;

(ii) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయము, మరియు దాని శాఖ లేక స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయము, మరియు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అన్ని సబ్సిడియరీ బ్యాంకులు-వీటి నుండి కేంద్ర ప్రభుత్వము ఆయా సమయాలలో తెలియపరచిన కార్యాలయముగాని శాఖగాని మినహాయింపబడును; మరియు

(iii) ఈ పథకముక్రింద డిపాజిట్లను అంగీకరించ వచ్చునని కేంద్ర ప్రభుతముచే అనుమతింపబడిన ఏ ఇతర కార్యాలయమైనా.

(ఇ) "ఆఫీసర్ ఇన్‌ఛార్జి" అనగా ఈ పథకానికి సంబంధించిన పని చూడటానికి డిపాజిట్ ఆఫీసు నిబంధనల ప్రకారం అధికారము ఇవ్వబడిన అధికారి.

(ఎఫ్) "ఫారం" అనగా ఈ పథకమునకు చేర్పబడిన షెడ్యూలులో ఇవ్వబడిన ఫారం.

3. డిపాజిట్ల పరిమితులు:

(1) ఈ పథకము వర్తించే ప్రతి వ్యక్తి జీతము ద్వారా తనకు వచ్చే సాలుసరి ఆదాయములో దీని 4వ పేరాలో చెప్పబడిన ప్రకారం 8 1/3 సొమ్మును డిపాజిట్ చేయాలి.

1963-64 సంవత్సరానికి డిపాజిట్ చేయవలసిన మొత్తం అలాంటి ఆదాయములో 2 1/4 %

(2) ఈ పథకం ప్రకారం డిపాజిట్ చేయవలసిన సొమ్ములో రూపాయలో భాగం కూడా చేరివుంటే, అలాంటి భాగం 50 నయాపైసలు లేక అంతకంటె ఎక్కువ అయినప్పుడు దానిని పూర్తి రూపాయిగా ఎక్కువచేస్తారు, అంతకు తక్కువైనప్పుడు దానిని వదిలివేస్తారు.

4. డిపాజిట్ చేసే విధానము:

(1) ఈ పథకము వర్తించిన ప్రతి వ్యక్తి ఫారం "ఎ"లో కాని, దానిని పోలివుండిన ఫారంలోగాని, ఈ పథకము ప్రకారం తన పేర ఎకౌంటు తెరవడానికి తన యజమానిద్వారా డిపాజిట్ ఆఫీసుకి దరఖాస్తు చేయాలి;

కాని, ఉద్యోగి మైనరైనట్లయితే, యజమాని ఆ ఉద్యోగి పేరుతో ఈ పథకము క్రింద ఎకౌంటు తెరవవలసినదిగా దరఖాస్తు చేయాలి.

(2) సబ్-పేరా (1) క్రింద డిపాజిట్ చేయవలసిన సొమ్మును యజమాని తన క్రింద పని చేసే ఆ ఉద్యోగి జీతమునుండి తగ్గించాలి.

(3) యజమాని డిపాజిట్ చేయవలసిన సొమ్ముతోసహా దరఖాస్తు, రెండు కాపీలు, అవసరమైతే మూడు కాపీలుగల ఫారం "ఎఫ్"లో తాను జీతమును చెల్లించిన సొమ్ము యొక్క పూర్తి వివరాలను డిపాజిట్ ఆఫీసుకి పంపించాలి.

(4) సబ్-పేరా (3) క్రింద పేర్కొనబడిన దరఖాస్తు; దానితోసహా డిపాజిట్ చేయవలసిన సొమ్ము అందగానే డిపాజిట్ ఆఫీసు డిపాజిట్ చేసిన వ్యక్తి పేర ఎకౌంటు తెరచి, ఆ వ్యక్తి పేర పాస్ బుక్ జారీ చేస్తుంది. ఆ పాస్ బుక్‌లో అప్పుడప్పుడు డిపాజిట్ చేసిన మొత్తాలను నమోదుచేసి, ఆఫీసర్-ఇన్-ఛార్జి యొక్క సంతకముతో ఆ తేదీగల స్టాంపువేసి దానిని యజమానికి పంపిస్తారు.

(5) ఆ తరువాత డిపాజిట్ చేసినప్పుడల్లా డిపాజిట్ చేసే సొమ్ముతో సహా ఫారం ఎఫ్‌లో వివరాలను పూర్తిచేసి, పాస్‌బుక్‌తో జతపరచి పంపించాలి.

(6) డిపాజిట్ చేసే వ్యక్తి యొక్క జీతమునుండి తగ్గించిన సొమ్మును యజమాని ఆ విధముగా తగ్గించిన రోజునుండి 14 రోజులు దాటకుండా డిపాజిట్ ఆఫీసుకి పంపించాలి.

జీతం నెలలో ఒకటికంటె ఎక్కువ పర్యాయములు చెల్లించినట్లయితే ఈ 14 రోజుల గడువు ఆ నెలలో ఆఖరుసారి జీతం చెల్లించిన తేదీకు లెక్కించబడుతుంది.

మార్చి నెలలో తగ్గించబడిన మొత్తాలు ఆ నెలాఖరులోగా డిపాజిట్ ఆఫీసులో డిపాజిట్ చేయాలి.

(7) యజమాని తాను తగ్గించిన మొత్తాలనన్నిటినీ డిపాజిట్ ఆఫీసుకి నెలలో ఒక పర్యాయానికి మించకుండా పంపించాలి; కాని మార్చి నెలలో మాత్రం రెండు పర్యాయములు ఆ విధముగా పంపించవచ్చును. దీనికి సబ్-పేరా (5) యొక్క నిబంధనలు వర్తిస్తాయి.

(8) ప్రతి పర్యాయమూ డిపాజిట్ చేసే సొమ్మును నగదు రూపంలో కాని, క్రాస్ చేయబడిన చెక్కుగా కాని పంపించాలి; ఈ చెక్కును డిపాజిట్ ఆఫీసు పేర ఆ ఆఫీసువున్న స్థలములోని బ్యాంకుద్వారా పంపించాలి.

అలాంటి డిపాజిట్లను పోస్టాఫీసులో చేసినట్లయితే క్లియరింగ్ హౌస్ సదుపాయాలువున్న స్థలములలోనే చెక్కులద్వారా డిపాజిట్ చేయవచ్చును.

(9) డిపాజిట్ ఆఫీసుకి చెందిన ఆఫీసరు వివరాలతో కూడిన ఫారం ఎఫ్ పైన సంతకముచేసి, స్టాంపువేసి ఒక కాపీని యజమానికిపంపి, తక్కిన కాపీనికాని కాపీలనుకాని తమవద్ద వుంచుకోవాలి.

5. ఎకౌంటును బదిలీచేయుట:

ఒక ఉద్యోగి ఒక కార్యాలయము నుండి మరియొక కార్యాలయానికి బదిలీ చేయబడినప్పుడు ఆ ఉద్యోగి యొక్క ఎకౌంటును ఈ పథకము క్రింద ఈక్రింది విధముగా బదిలీ చేయవచ్చును.

(i) ఒక పోస్టాఫీసు నుండి మరియొక పోస్టాఫీసుకు

(ii) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక కార్యాలయము నుండి మరియొక కార్యాలయానికి

(iii) స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా లేక దాని సబ్సిడియరీ బ్యాంకు యొక్క ఏ శాఖ లేక కార్యాలయము నుండి వాటి ఏ ఇతర శాఖ లేక కార్యాలయమునకు.

ఈ పై కార్యాలయాలు ఆ ఉద్యోగి బదిలీ కాబడిన స్థలములో వుండాలి.

6. పాస్ బుక్ ఎవరి రక్షణలో వుండాలి?

(1) పాస్‌బుక్ యజమాని రక్షణలో వుండు టకు, దాని దానిని ఉద్యోగి న్యాయమైన అన్ని వేళలలోను చూడవచ్చును.

(2) ఉద్యోగి రిటైరైనప్పుడు, అతని ఉద్యోగము అంతమైనప్పుడు, అతనిని పాస్‌బుక్‌ను ఆ ఉద్యోగికి ఇచ్చివేయాలి. ఒకవేళ ఆ ఉద్యోగి చనిపోయినట్లయితే అతనికి నామినేటు చేయబడిన వ్యక్తికాని, అతని వారసునికి గాని, ఆ పాస్‌బుక్ అందినట్లు రసీదు తీసుకొని యజమాని దానిని ఇచ్చివేయాలి.

7. డూప్లికేట్ పాస్‌బుక్‌ను జారీచేయుట.

పోయినట్ట ఇచ్చిన పాస్‌పుస్తకము పోవడంగాని, నశించిపోవడంగాని జరిగినట్లయితే ఆవిధంగా జరిగినట్లు దరఖాస్తును, 1గా ఎాయి రుసుమును తీసుకొని డిపాజిట్ ఆఫీసు డూప్లికేటు పాస్‌బుక్‌ను జారీ చేస్తుంది.

8. వడ్డీ:

ఈపథకముక్రింద డిపాజిట్ చేయబడిన సొమ్ముపైన సాలీనా 4 శాతం సాదారణవడ్డీ ఇస్తారు డిపాజిట్‌చేసిన నెల తరువాత వచ్చే నెల మొదటి తేదీనుండి ఆసొమ్మును తిరిగి ఇచ్చివేసే నెలకు క్రితం నెలఆఖరు తేదీవరకూ (రెండు రోజులూ కలుపుకొని) వడ్డీని లెక్కవేస్తారు. ఆవిధముగా వచ్చేవడ్డీకి 1961 ఆదాయపుపన్ను చట్టంక్రింద ఏవిధమైన పన్నువేయడు.

9. తిరిగి చెల్లింపు

(1) సబ్ పేరా (2)లో ఉదాహరించబడిన నిబంధనలకు లోబడి ఈపథకము క్రింద ఏసంవత్సరములో డిపాజిట్ చేసిన సొమ్ముపైనా వడ్డీతో సహా, డిపాజిట్‌చేసిన సంవత్సరపు చివరనుండి 5 సంవత్సరముల తరువాత ఆ ఎకౌంటు వున్న ఆఫీసులో తిరిగి చెల్లించి వేస్తారు.

తిరిగి చెల్లించవలసిన సొమ్ము మైనరుపేర వున్నట్లయితే దానిని మైనరు తల్లిలేక తండ్రికిగాని, సంరక్షకునికిగాని తామే ఇచ్చివేస్తారు.

ఇండియన్ మెజారిటీ చట్టం 1875 (1875 యొక్క 9) ప్రకారం ఆ మైనరు మేజరు అయినట్లయితే, డిపాజిట్ ఆఫీసుకుచెందిన ఆఫీసర్-ఇన్-ఛార్జి దానిని పరిగణించినట్లయితే ఆసొమ్మును అతనికి తిరిగి చెల్లిస్తారు.

(2) డిపాజిటుచేసినవ్యక్తి కాని, ఆవ్యక్తిచనిపోయినట్లయితేఆతనినామినేటు చేసిన వ్యక్తి లేక వారసుడుకాని గడువుతీరకమునుపే తన పేరవున్న సొమ్ముసు తిరిగిచెల్లించవలసినదిగా దరఖాస్తు చేయవచ్చును. డిపాజిట్ ఆఫీసుకుచెందిన అధికారి డిపాజిట్ చేసినవారి ఎకౌంటును పరీక్షించి, ఈవిషయములు కేంద్ర ప్రభుత్వపుఅధికారమును పొందిన అధికారికి ఆదరభాస్తును పంపిస్తారు. ఆమొత్తాన్ని వెంటనే చెల్లించక పోయినట్లయితే డిపాజిట్ చేసినవారు అనేక కష్టాలకులోనౌతారని ఆఅధికారి నిర్ణయానికి వచ్చినట్లయితే వెంటనే వడ్డీతోసహా ఆసొమ్మును తిరిగి చెల్లించివేయ వలసినదిగా వ్రాతమూలకముగా ఆ అధికారి డిపాజిట్ ఆఫీసుకి అధికారం ఇస్తారు.

(3) పాస్‌బుక్‌తో సహా ఫారం "సి"పైనగాని, దానితో సరిపోయే దాని పైనగాని పూర్తిచేసిన దరఖాస్తును జతపరచి ఇచ్చినప్పుడే డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇచ్చివేస్తారు.

10. నామినేషన్:

(1) డిపాజిట్ చేసినవ్యక్తి గడువు తీరకుండా కాని గడువు తీరినా సొమ్ము చెల్లింపబడకుండా కాని చనిపోయినప్పుడు వడ్డీతో సహా డిపాజిట్ చేసిన సొమ్మును తీసుకొనడానికి వీలుగా ఫారం "డి" పైనగాని దానితో సరిపోయే దానిపైనగాని ఒకరినిగాని, అంతకంటె ఎక్కువమంది వ్యక్తులనుకాని నామినేటు చేయవచ్చును.

(2) డిపాజిట్‌చేసిన సొమ్మును వడ్డీతో సహా నామినేటు చేయబడిన ఇద్దరుకాని అంతకంటె ఎక్కువమంది వ్యక్తులకు చెల్లించవలసి వచ్చినప్పుడు అందులో ఒక్కరుగాని, లేక వారిలో ఎవరైనా చనిపోయినప్పుడు దానిని తక్కిన ఒక్కరికిగాని, అంతకంటె ఎక్కువ మందికిగాని చెల్లించుతారు.

(3) డిపాజిట్ చేసినవ్యక్తి ఒక పర్యాయము చేసిన నామినేషనును రద్దుచేయడంకాని, కొత్తవ్యక్తిని నామినేటు చేయడంద్వారా మార్పుచేయడం కాని చేయవచ్చును. దీనికి తన ఎకౌంటువున్న డిపాజిట్ ఆఫీసుకి వ్రాతమూలకముగా ముందు తెలియపరచి ఫారం "ఎఫ్"లోగాని దానితో సరిపోయే దానిలోగాని పూర్తిచేయాలి.

(4) ప్రతి నామినేషను, రద్దుచేయడము, మార్పు చేయడము డిపాజిట్ ఆఫీసులో రిజిస్టరు చేయాలి. ఈమార్పులు రిజిస్టరు చేసిన తేదీనుండి అమలులోనికి వస్తాయి. ఈవివరాలు పాస్‌బుక్‌లో నమోదు చేయబడతాయి.

(5) నామినేటు చేయబడిన వ్యక్తి మైనరు అయినట్లయితే, డిపాజిట్ చేసిన వ్యక్తి మైనరు యొక్క మైనారిటీ తీరకుండా చనిపోయినట్లయితే ఎకౌంటులో వున్న సొమ్మును తీసుకొనడానికి మైనరు తరఫున వ్యక్తిని నియమించవచ్చును.

(6) మైనరు తరఫున తెలుపబడి, నడపబడే ఎకౌంటు విషయములో అతని మైనారిటీ తీరకమునుపు ఏవ్యక్తినీ నామినేటు చేయరూడదు.

11. బిల్లు బరుగకుండా రక్షణ

డిపాజిట్ చేసిన వ్యక్తియొక్క బుదాలు మొదలైన వాటికి కోర్టు ద్వారా ఇచ్చే డిక్రీలను తాకట్టులను అనుసరించి అతని డిపాజిట్ ఎకౌంటులోవు చేసొమ్మును జప్తు చేయడానికి వీలులేకుండా రక్షణ కల్పించబడింది.

12. ఈపథకము వర్తించని కొన్ని సందర్భాలు:

(1) ఈపథకము అమలులోవున్న ఏసంవత్సరములోనైనా పేరా 1 యొక్క సబ్-పేరా 3లో ఉదాహరింపబడిన ఏవ్యక్తి అయినా తన సాలుసరి జీతములో 11 శాతంకి తక్కువ కాకుండా ఈక్రింది వాటికి ఉపయోగించినట్లయితే ఆవ్యక్తి పేరా 3క్రింద ఆస వత్సరానికి డిపాజిట్ చేయనక్కరలేదు.

(i) ఆవ్యక్తి యొక్క జీవితముపైన గాని, ఆవ్యక్తి యొక్క భార్య లేక భర్త జీవితముపైన భీమా చేయడానికిగాని, చేసిన భీమాను అమలులో వుంచుటకుగాని; లేక

(ii) ప్రావిడెంటుఫండు చట్టం 1925 (1925 యొక్క 19) వర్తించే ప్రావిడెంటు ఫండును జమకట్టడానికి కాని, 1961 ఆదాయపు పన్ను చట్టపు 2వ సెక్షను యొక్క (38)వ క్లాజుతో వివరింపబడిన "పరిగణింపబడిన" ప్రావిడెంటు ఫండుకి జమకట్టడానికి గాని; లేక

(iii) పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు (క్యూములేటివు టైముడిపాజిట్) నిబంధనలు, 1959 ప్రకారం (అప్పుడప్పుడు చేసిన మార్పులతో సహా) వరిసవత్సరాల ఎకౌంటులేక 15 సంవత్సరాల ఎకౌంటులో చెల్లించడానికి గాని

(2) అలాంటి ప్రతివ్యక్తి ఏప్రిల్ నెలలో మొట్టమొదట తనకు జీతం ఇవ్వడానికి ముందుగా, తాను ఆసవత్సరములో పైనదెప్పిన మొత్తాన్ని సబ్-పేరా 1లో ఉదాహరింపబడిన ఒకటిగాని అంతకుమించిన వాటిలోగాని మదుపు పెట్టడానికి చెల్లిస్తానని వ్రాత మూలకముగా తన యజమానికి వ్రాసి ఇవ్వాలి. ఆవ్యక్తి చెల్లించుతానని వ్రాసిఇచ్చిన మొత్తం ఆసంవత్సరానికి అతనికి వచ్చే జీతములో 11శాతంకి తక్కువ కాకుండా వుంటే ఈ పథకముక్రింద అతని జీతమునుండి యజమాని ఏవిధమైన తగ్గింపూ చేయరు.

1963-64 సంవత్సరానికి అటువంటి ప్రతివ్యక్తి 1963జూలై జీతాన్ని తీసుకొనడానికి ముందుగా పైవిషయాన్ని వ్రాతమూలకముగా ఇవ్వాలి.

(3) యజమాని ఆ సంవత్సరములో కాని ఆ సంవత్సరములో ఆఖరు నెలలో జీతము చెల్లించడానికి ముందుగా ఆ ఉద్యోగి తాను వ్రాతమూలకముగా ఇచ్చిన ప్రకారం సొమ్ము చెల్లించినాడో లేదో పరీక్షించుతారు. అవిధముగా చెల్లించిన మొత్తాలు జీతముద్వారా అతనికి వచ్చే సాలుసరి ఆదాయములో 11 శాతంకి తగ్గినట్లయితే పేరా 3యొక్క సబ్-పేరా 1లో చెప్పిన ప్రకారం అతనికి ఆసంవత్సరపు ఆఖరి నెలలో వచ్చే జీతమును డి పూర్తి డిపాజిట్ మొత్తాన్ని యజమాని తగ్గించుతారు.

13. యజమానులు ధ్రువ పత్రాలను దాఖలుచేయుట:

ఈవిషయములో కేంద్ర ప్రభుత్వమునే నియమింపబడిన అధికారికిగాని, అధికారులకుగాని, యజమాని ఈపథకముక్రింద డిపాజిట్ చేయవలసిన ఉద్యోగుల జీతమునుండి తగ్గించిన మొత్తాలకు సంబంధించిన పత్రాలను, ఆవిధముగా తగ్గించిన మొత్తాలను పేరా 4 ననుసరించి డిపాజిట్ ఆఫీసుకి జమకట్టినట్లు ధ్రువపరచే పత్రాలను కోరినప్పుడు దాఖలు చేయవలసి వుంటుంది.

షెడ్యూలు

ఫారం "ఎ"

(పేరా 4 (1) చూడండి.)

నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల) పథకం, 1963 ప్రకారం నిర్బంధ డిపాజిట్ ఎకౌంటును ప్రారంభించడానికి దరఖాస్తు. (యజమాని ద్వారా పంపించాలి.

.....

గారికి.....

(శ్రీ) .... గారి కొడుకు కూతురు భార్య అయిన నేను నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల) పథకం 1963 క్రిందఒక ఎకౌంటును ప్రారంభించడానికి ఇందుమూలముగా దరఖాస్తు చేసుకుంటున్నాను. తగ్గింపులకు సంబంధించిన షెడ్యూలు, ఫారం ఎఫ్‌కు సంబంధించిన సీరియల్ నంబరు .....లో చెప్పబడిన ప్రకారం ప్రాథమిక మొత్తంగా రూ..... (అక్షరాలా..... .....రూపాయలు మాత్రం)/ రొక్కం/ చెక్కుద్వారా ఇందుమూలముగా పంపుతున్నాను.

ఉద్యోగి నమూనా సంతకం

డిపాజిటుదారుని సంతకం.

శాశ్వత చిరునామా

నిర్బంధ డిపాజిట్ ఎకౌంటు నం .....క్రింద రూ..... తో..... తేదీనాడు ఎకౌంటు ప్రారంభించబడినది. పాస్‌బుక్ జారీచేయ బడినది.

ఆఫీసర్-ఇన్‌ఛార్జి-సంతకం

తేదీ-ముద్ర

మైనరైన ఉద్యోగి తరఫున ఎకౌంటు తెరవవలసివుంటే, యజమాని దరఖాస్తుపైన సంతకం చేసి, ఉద్యోగి నమూనా సంతకంపైన ఆఉద్యోగి పుట్టిన తేదీని నమోదు చేయాలి.

ఫారం "బి"

(పేరా 9 (3) చూడండి

నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల)పథకం, 1963 ప్రకారం డిపాజిట్లను తిరిగి చెల్లించవలసినదిగా పెట్టుకొనే దరఖాస్తు.

..... తేదీ.....

.....గారికి .....స్థలం.....

నానిర్బంధ డిపాజిట్ ఎకౌంటు నం.....లో నేను 19 సంవత్సరములో డిపాజిట్‌చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా తీసుకొన దలచుకొన్నాను. నా పాస్ బుక్‌ను దీనితో జతపరచుతున్నాను.

డిపాజిటుదారుని సంతకం.....

(డిపాజిట్ ఆఫీసు పూర్తిచేయాలి.)

.....నం. ఎకౌంటులో

19.....సంవత్సరములో డిపాజిట్‌చేసిన మొత్తం. రూ.

.....వరకు వడ్డీ రూ.....

మొత్తం రూ.

రూ..... .....ను (అక్షరాలా..... .....రూపాయలను) చెల్లించుటకు మంజూరు చేయబడినది.

ఆఫీసర్ ఇన్‌ఛార్జి సంతకం.

పైనదెప్పిన ప్రకారం సొమ్ము ముట్టినది.

డిపాజిటుదారుని సంతకం

సూచన: డిపాజిటుదారు సొమ్మును తన బ్యాంకరు ద్వారా కాని, తాను పంపే మనిషి ద్వారా కాని తీసుకొనాలని అనుకుంటే తన బ్యాంకరుకు, తన మనిషికి చెల్లించవలసినదిగా అధికారపు టుత్తరాన్ని వేరుగా వ్రాసి, పాస్‌బుక్ మరియు పూర్తిచేసిన దరఖాస్తు ఫారముతో జతపరచి పంపించాలి.

ఫారం "డి"

(పేరా 10 (1) చూడండి)

నిర్బంధ డిపాజిట్ [ఉద్యోగుల]పథకం, 1963 క్రింద నామినేట్ చేయుట.

.....

.....గారికి.

నేను ఒకవేళ చనిపోయినట్లయితే నేను చనిపోయిన తేదీవరకూ నా..... నంబరు నిర్బంధ డిపాజిట్ ఎకౌంటులో నాపేర నిలవవున్న సొమ్మును ఈక్రింద నుదాహరించిన వ్యక్తికి/వ్యక్తులకు చెల్లించవలసినదిగా ఇందుమూలముగా నామినేట్ చేస్తున్నాను.

వరుస నం.	నామినేట్ చేయబడిన వారిపేరు	పూర్తి చిరునామా	నామినేట్ చేయబడిన వ్యక్తి మైనరైతే అతను పుట్టిన తేదీ

పైనుదాహరించిన వరుస నం./నంబర్లకు.....ఎదురుగా ఉదాహరించబడిన నామినేట్ చేయబడిన వ్యక్తి/ వ్యక్తులు మైనరు/ మైనర్లు అయినందున..... అనేవ్యక్తిని పైన నామినేట్ (పేరు పూర్తి చిరునామా) చేయబడినవ్యక్తి/ వ్యక్తులమైనారిటీ తీరకుండా నేను చనిపోయినట్లయితే నా ఎకౌంట్‌లోవున్న సొమ్ముమ వారితరఫున తీసుకొనవలసినదిగా నేను నియమిస్తున్నాను.

డిపాజిట్ దారుని సంతకం

సాక్షి

పై నామినేషను..... తేదీన రిజిస్టరు చేయబడి, పాస్‌బుక్‌లో నమోదు చేయబడినది.

తేదీముద్ర) ఆఫీసర్ ఇన్‌ఛార్జి సంతకం

ఫారం 'ఇ'

(పేరా 10 (3) చూడండి)

నిర్బంధ డిపాజిట్ [ఉద్యోగుల] పథకం, 1963 క్రింద నిర్బంధ డిపాజిట్ ఎకౌంటు నం.....లో డిపాజిట్ చేసిన సొమ్ముతీసుకొనడానికి అంతకుముందుచేసిన నామినేషనును రద్దుచేయడానికిగాని, మార్పుచేయడానికిగాని దరఖాస్తు.

నిర్బంధ డిపాజిటు ఎకౌంటు నం..... క్రింద డిపాజిట్ చేసిన.....అను పేరుగల నేను ఇందుమూలముగా నిర్బంధ డిపాజిటు ఎకౌంటు నం. .....విషయంలో ఇదివరలో చేసిన నామినేషనును రద్దుచేస్తున్నాను.

పైన రద్దుచేయబడిన నామినేషనుకు బదులుగా నేను ఈక్రింది వ్యక్తిని/ వ్యక్తులను నామినేట్ చేస్తున్నాను. నామరణానంతరముపై ఎకౌంటులో నాపేర వున్న సొమ్మును తీసుకొనడానికి వీరికి తప్ప ఏ ఇతర వ్యక్తులకు అధికారము లేదు.

వరుస నం.	నామినేట్ చేయబడిన వారి పేరు	పూర్తి చిరునామా	నామినేట్ చేయబడిన వ్యక్తి మైనరైతే అతని చిరునామా

ఒకరికి బదులుగా మరియొకరిని నామినేట్ చేయవలసివచ్చినప్పుడే దీనిని పూర్తిచేయాలి.

పైనుదాహరించిన వరుస నం./నంబర్లకు ఎదురుగా ఉదాహరించబడిన నామినేట్ చేయబడినవ్యక్తి/ వ్యక్తుల మైనరు/ మైనర్లు అయినందున..... .....పేరు పూర్తి చిరునామా అనేవ్యక్తిని పైన నామినేటు చేయబడిన వ్యక్తి/వ్యక్తులు మైనారిటీ తీరకుండా నేను చనిపోయినట్లయితే నా ఎకౌంటులోవున్న సొమ్ముసు వారితరఫున తీసుకొనవలసినదిగా నేను నియమిస్తూన్నాను.

డిపాజిట్ దారుని సంతకం

సాక్షి

పై నామినేషను..... తేదీన రిజిస్టరుచేయబడి పాస్‌బుక్‌లో నమోదు చేయబడినది.

తేదీ ముద్ర) ఆఫీసర్ ఇన్‌ఛార్జి సంతకం.

ఫారం "ఎఫ్"

(పేరా 4 (3) చూడండి)

నిర్బంధ డిపాజిట్ [ఉద్యోగుల] పథకం, 1963 క్రింద నిర్బంధ డిపాజిట్ ఎకౌంటులో డిపాజిట్ చేయడానికి జీతమును డి, వేతనమునుండి తగ్గింపులకు షెడ్యూలు.

యజమాని పేరు.....

చిరునామా.....

వరుస నం.	ఉద్యోగి పేరు	ఎకౌంటు నం.	డిపాజిట్ చేసిన సొమ్ము	తగ్గింపు చేసిన తేదీ

మొత్తం: రూ..... [అక్షరాలా.....రూపాయలు]

నేను/మేము పైనచెప్పినట్లు తగ్గింపుచేసిన మొత్తాలు సరియైనవి. పైన చెప్పబడిన విధముగా నా/మా ఉద్యోగుల నిర్బంధ డిపాజిట్ ఎకౌంట్లలో జమకట్టడానికి మొత్తం సొమ్ము ఇందుమూలముగా వసూలుచేయడమైనది. పాస్‌పుస్తకాలు కూడా వీటితో జతపరచబడినవి. దీనితో జతపరచబడిన ఫారం "ఎ"లో దరఖాస్తు పెట్టిన విధముగా వరుసనంబర్లు... .....కి కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయవలసినదిగా నేను/మేము కోరుతున్నాము.

యజమాని సంతకం

తేదీ

పైన చెప్పబడిన సొమ్ము అందినది. (చూ. రసీదు నం..... .....

తేదీ

తేదీముద్ర

ఆఫీసర్ ఇన్‌ఛార్జి సంతకం

పోస్టాఫీసుల విషయంలో మాత్రమే నమోదుచేయాలి.

1963మే 25వ తేదీన ప్రకటింపబడిన భారత ప్రభుత్వపు అసాధారణ గెజెట్‌లో ఇవ్వబడిన దీని ఆంగ్ల పాఠము మాత్రమే ప్రామాణిక మైనది.

(భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖవారిచే జారీచేయబడినది)

సినీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

బొంబాయి నిర్మాతల కాశ్మీర్ మోజు

మద్రాసు నిర్మాతలకు మైసూరు మోజు, బొంబాయి నిర్మాతలకు కాశ్మీర్ మోజు మన చిత్రాల్లో సుస్పష్టంగా గోచరిస్తాయి. ఈమధ్యవస్తున్న తెలుగు చిత్రాలకు-ఆ మాటకువస్తే కొన్ని హిందీ చిత్రాలకు కూడా అనుకోండి-హైద్రాబాదు మోజు కూడా కనిపిస్తున్నది ఈ మోజులూ మెక్కుబడుతూ ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణలకోసమే. ఈ కాశ్మీర్ దృశ్యాలు మైసూరు దృశ్యాలు, పర్వతచిత్రాతి కేంద్రాల దృశ్యాలూ చిత్రీకరించడం కోసం నిర్మాతలంతా హుటాహుటి విమాన ప్రయాణాల్నే సాగించాల్సి రావడం, అందువల్ల నిర్మాణవ్యయం కాస్తో కూస్తో పెరగడం కూడా కద్దు. కథానుకూలమైన స్థలాన్ని ఎంచుకొని లోకేషన్ షాట్స్‌కోసం ప్రయత్నించే నిర్మాతలు-అసిస్ మెహబూబ్‌లవంటి వారూ లేకపోలేదు. కాని మనచిత్రాలు చాలా వాటిల్లో ఔట్‌డోర్ దృశ్యాలూ, ఇన్‌డోర్ షాట్లూవ్యాచ్ కావడం బహు అరుదు. మద్రాసులో కథ జరుగుతూ ఉంటుంది. బృందావన్ గార్డెన్స్‌లో విహరించి నాయకీనాయకులు ఇంటికి తిరిగి వస్తుంటారు. అలాగే ఏనైనిటాల్-లోనో, డార్జిలింగ్‌లోనో పాటలు పాడి పాడి హీరో నాయకీ నాయకులు మళ్ళీ బొంబాయి స్టుడియో భవనాల్లోకివచ్చి ప్రేమను కంటిన్యూ చేస్తుంటారు. కాని నిజంగా హాలీవుడ్ నిర్మాతల్లాగా కథనుబట్టి లోకేషన్ షాట్లు తీయడానికి దానికి రెండిన ఔ చిత్రాన్ని పోషించడానికే మనవాళ్లు కూడా ప్రయత్నించాలంటే నిర్మాణ వ్యయం మరీ హెచ్చిపోవచ్చు.

మద్రాసు చిత్రాల్లో ఔట్‌డోర్ దృశ్యాలువన్నే ప్రేక్షకుడు సుళువుగా చెప్పేస్తాడు. ఆ దృశ్యాలు బృందావన్ గార్డెన్స్‌లోనో, ఖడ్వాయ్ గార్డెన్స్‌లోనో అలాగే హిందీ చిత్రాలవారు ఈమధ్య మరీ కాశ్మీర్ మీద దాడి (షూటింగ్) ఎక్కువ చేస్తున్నారు. కాశ్మీర్ భారత దేశాంతర్భాగమే, మా బొంబాయి ప్రేక్షకుల జనరల్ వివారాలు కూడా కాశ్మీర్ దాల్ సరస్సు మీద సాగుతూఉటాయి, హార్దికమైన ప్రేమల్ని విడదీయజాలనట్లే మా కాశ్మీర్‌ను కూడా ఎవ్వరూ మానుండి వేరుచేయజాలరు అని సినిమా పరిశ్రమ వారు కళాత్మకంగా ఋజువుపరచడానికి ఈ కాశ్మీర్ దృశ్యాలు డాక్యుమెంటరీ ప్రూఫ్‌గా పనికివచ్చేట్లయితే నిజంగా ఇది జాతీయ సమైక్యతా ప్రతిపాదకమైన కృషి అని అభినందించకతప్పదు.

చూడండి—

కాశ్మీర్‌లో ఇప్పుడు నాలుగు హిందీ ఫిలిం యూనిట్లు దృశ్యాలు చిత్రీకరించుకుంటున్నాయి; మరో 8 చిత్రాల వారు కూడా కాశ్మీర్‌మీద కన్నువేసి ఉన్నారు.

నరేశ్ కుమార్ నిర్మిస్తున్న "నాగమణి" పౌరాణికచిత్రం కాశ్మీర్‌లో పూర్తయింది. అనితాగుహ, మహిపాల్ నటించిన ఈ చిత్రం దృశ్యాలు మనోహరమైన గుల్మార్గ్ పూదోటల్లో తీశారు.

ఫిల్ముయుగ్ లీస్తున్న "ఆయీ మిలన్‌కి బేలా"లో రాజేంద్రకుమార్, సయీరాబాను, శశికళ ఉన్న దృశ్యాలు కొన్ని కొత్తగా అభివృద్ధికి తేబడిన యాత్రికసు దర కేంద్రం "యూస్‌మార్"లో షూట్ చేశారు. సైరాబాను ఉన్న మరికొన్ని దృశ్యాల్ని శ్రీనగర్‌లోని మొగల్ గార్డెన్స్‌లో తీశారు.

శక్తిసామంత్ తన చిత్రానికి "కాశ్మీర్‌కి కలీ" అనే పేరు పెట్టి పమ్మీర్‌పూరు, శర్మిలా టాగూరు, ప్రాణ్, మదన్‌పురి, సుందర్‌లతో కాశ్మీరులోనే చిత్రం తీస్తున్నాడు.

కాశ్మీరు సౌందర్యాలమధ్య మాలా సిన్హా ప్రాచీన మొగలు రాణులవలె నవల్ని కూడా బలకబోసే దృశ్యాలు "జహాన్‌ారా"లో ఉంటాయి. విజయ్ కుమారు దర్శకత్వ వహిస్తున్న లైట్ అండ్ షాడోస్ వారి "జహాన్‌ారా" మాలా సిన్హా, భారత్‌భూషణ్‌లతో కాశ్మీరులోనే షూటింగ్ చేస్తున్నారు.

దర్శకుడు ఎస్. డి. నారంగ్ ఓరియంటల్ పిక్చర్స్‌కు తీస్తున్న "మేనా నాయ్"లో నాలుగు పాటలు చిత్రీకరణకు కాశ్మీరు పోతారు. ఇదులో రాజశ్రీ నాయికపాత్ర ధరిస్తున్నది. హీరోగా కళ్యాణ్ నటిస్తున్నాడు. కానీవాకరు, ప్రదీప్ చౌదరి కూడా ఉన్నారు.

కాశ్మీరు కవయిత్రి హబ్బా ఖాటూన్ జీవితాన్ని పిలిలీయడానికి సంకల్పించిన మెహబూబ్ తనయూనిట్‌తో కాశ్మీరు చేరబోతున్నాడు. చిత్రం పేరు "మేరావతన్" హబ్బాఖాటూన్ పాత్రను సైరాబాను నటిస్తుంది. ఇదులో హీరో రాజేంద్రకుమార్.

ఒక్క. నాగమణి తన్ను ఇప్పుడు తీసిన చిత్రాలన్నీ ఈస్టుమన్ కలరు చిత్రాలే కావడం మరో విశేషం, కలరు చిత్రాల నిర్మాణంలో మద్రాసు రంగ కన్న బొంబాయి రంగమే పదిఅడుగులు ముందుగాఉంది.

కాశ్మీరు సుందర దృశ్యాల మాటఅటుంచినా, యిటీవల విడుదలైన చాలా చిత్రాల్లో డార్జిలింగ్, నైనిటాల్ దృశ్యాల్ని ప్రేక్షకులు చూసే ఉంటారు.

కులూలోయలో కూడా చిత్రనిర్మాణం సాగుతున్నది. దర్శక నిర్మాత రవీంద్రబాబే తన "దుల్హా దుహన్" షూటింగుకోసం కులూలో మకాం పెట్టాడు. రాజ్‌కపూరు, సాధన రెండు ప్రేమ గీతాల్ని కులూ ప్రకృతిలో ఆలపిస్తే, మధుమతి మరికొందరు జూనియరు ఆర్టిస్టులు నృత్యాలు చేస్తారు. దీనికి బాణీలు కూర్చినది కల్యాణ్‌జీ ఆనందజీలు.

ఫిల్ముయుగ్ యూనిట్‌కు మే 11 కాశ్మీరు సదరెరియాసక్తి శ్రీ కరన్ సింగు విడు చేశారు కూడా. తమ భవనంలో జరిపిన యీ విందులో కరన్ సింగు దంపతులు సినిమా యూనిటు వారితో కులాసాగా గడిపారు నిర్మాత ఓంప్రకాశ్, దర్శకుడు మోహన్‌కుమార్, నటుడు రాజేంద్రకుమారు దంపతులు, సయీరాబాను, ఆమె తల్లి నసీం, ధర్మేంద్ర, శశికళ, నృత్య దర్శకుడు సత్యనారాయణ మున్నగువారు విందుకు వచ్చారు.

మన నిర్మాతలు కాశ్మీరుమీద ఇంత మోజు చూపిస్తున్నప్పటికీ కాశ్మీరు రచయితలు కాశ్మీరులోయ సంస్కృతి సామాజిక జీవనాల్ని నిర్మాతలు యథాతథంగా చిత్రించక విచ్ఛిన్న పరుస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన తలపెట్టారట. అందుకని కాశ్మీరు విషయాలున్నచిత్ర స్క్రిప్టుల్ని ముందుగా పరిశీలించేందుకు స్థానిక రచయితలు, చరిత్రకారులతో ఒక కమిటీని వేయాలని వారు జమ్ము-కాశ్మీరు ప్రభుత్వాన్ని కోరారని తెలుస్తున్నది. ఇది సహజమైన ఆందోళనమే అయితే నిర్మాతలు శ్రద్ధ చూపాల్సేవుంటుంది.

హైద్రాబాద్‌లో "మేరే మెహబూబ్"

హెచ్. ఎస్. రాజేంద్ర ఈస్టుమన్ కలరు చిత్రం "మేరే మెహబూబ్" దృశ్యాలు కొన్ని హైద్రాబాదులో తీశారు. ఈ చిత్రంలో రాజేంద్రకుమారు, నిమ్మి అన్నాచెల్లెళ్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం యూనిట్ వారు హైద్రాబాదులో కొత్త స్థలాల్ని ఎంచుకొని దృశ్యాలు తీశారు. చిత్రం షూటింగు పబ్లిక్ స్థలాల్లో కాకుండా ప్రయివేటు వ్యక్తుల ప్రాసాదాల్లో సాగింది. ఇందుకు రాజా ధనరాజగిర్జి కోరిని యీ యూనిట్ వారు వినియోగించుకున్నారు. బేగంపేటలోని ఒక బంగళాలోను, మున్సిపల్ గార్డెన్స్‌లోనుకూడ కొన్ని దృశ్యాలు తీశారు. అశోక్ కుమారు, రచయిత విరోదు కుమారు, జానీవాకరు కూడ వచ్చారు. జానీవాకరు, మాలికల డ్యూయెట్ కూట్టుకూడాఒకటి చిత్రీకరించబడి ది. ఈ చిత్రానికి నౌషాదు సంగీతం ఘూర్చాడు.

మద్రాసులో కొత్త హిందీ చిత్రం నిర్మాణం

మద్రాసు మెజిస్టిక్ స్టుడియోస్‌లో రాఘవన్ ప్రొడక్షన్స్ వారి కొత్త హిందీ చిత్ర నిర్మాణానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. పెట్టి పుదటి పాటులో కల్పన, ఇంద్రాచార్య, ఆరాసి గులు పాల్గొన్నారు. లతామంగేష్కరు పాడిన పాట ఒకటి కల్పనతో చిత్రీకరించారు. ఇదులో ఇంకా నిరుపారాయ్, కె. ఎన్. సింగు, విజయచౌదరి, బగీరథ్, భగవాన్‌లు పాల్గొంటారు. ఇందులో ముగురుప్రముఖ తారల్ని దర్శక నిర్మాత రాఘవన్ బుక్ చేయనున్నాడట, ఈ చిత్రంలో సకీల్ బదాయునీ పాటలకు సి. రామచంద్ర సంగీతం సమకూర్చారు. రాజేంద్ర గుప్తా సంభాషణలు వ్రాశారు.

○ ○ ○ ○

దక్షిణాది సినిమా రంగపు ఇన్‌గ్రిడ్ బెర్‌మన్ సావిత్రి "గంగా కీ అహారేం" అను మరో హిందీ చిత్రంలో నటిస్తున్నది. ఈ చిత్రంలో హీరో ధర్మేంద్ర, దేవీశర్మ దర్శకత్వాన ఇది తయారవుతున్నది. సావిత్రి నటిస్తున్న "ఘర్ బసాకే దేఖో" చిత్రం కూడా మూడుపాళ్లు పూర్తయింది.

బహుకాలానికి భానుమతి, జానకి

ఈమధ్య తెలుగు చిత్ర రంగంలో భానుమతి, జానకి నటించడం చూసి చాలాకాలమైంది. మళ్ళీ ఇద్దరుప్రధాన భూమికల్ని ధరిస్తున్న అనుపమా వారి అనురాగం రామినీడు దర్శకత్వాన చురుకుగా పూర్తి అవుతు ఇదులో కొన్నిపాటలు భానుమతి స్వయంగానే పాడింది. చిత్రంలోవుండే మొత్తం పది పాటల్నిసి. నారాయణరెడ్డి, ఆత్రేయ, ఆరుద్ర, కోసరాజు, మల్లాది వ్రాశారు. భానుమతి, పి. బి. శ్రీనివాస్, ఘంటసాల, సుశీల, స్వర్ణలత, మాధవపెద్ది పాడారు. కె. జమునారాణి, బి. గోపాలం పాడిన ఒకపాట సన్నివేశాన్ని యీమధ్యనే హరనాథ్, వాసంతి నృత్య ఘట్టంతో చిత్రీకరించడం పూర్తయింది. భానుమతి పాడిన మరోరెండు భక్తిగీతాలు కూడా చిత్రీకరించారు. ఇందులో విజయపథం అందుకొన్న తారాగణం అంతావుంది-గుమ్మడి, జి. వరలక్ష్మి, ఎస్. జానకి, రేలంగి, రమణారెడ్డి, చలం, గిరిజ, ఛాయాదేవి, మోహన్‌దాస్, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, నాగయ్య (గెస్టు).

పి. ఏ. పి. ప్రగతి

ప్రత్యగాత్మ దర్శకత్వాన ప్రసాద్ ఆర్టు ప్రొడక్షన్స్‌వారు ఇంకా పేరు పెట్టని తమ పంచమ చిత్రానికి మళ్ళీ జూన్ ప్రథమ తేదీనుండి 20వ తేదీ వరకూ విడువకుండా షూటింగ్ సాగబోతున్నది. దాశరథి వ్రాసిన ఒక ఖవాలీగీత యీమధ్య రికార్డయి ది. ఈగీత కృష్ణకుమారితో చిత్రీకరించబడుతుంది సి. నారాయణరెడ్డి, కాసరాజు వ్రాసిన మరోరెండు గీతాల్ని సుశీల పాడి ది. హీరో నాగేశ్వరరావు కోసం రెండుపాటల్ని ఘంటసాల పాడుతున్నారు. గుల్షన్‌నందా నవల "పత్థర్ కిఫసీల్" ఈచిత్రానికి మూలమౌతున్నారు, సంభాషణలు ఆత్రేయ పద్మనాభం, రమణారెడ్డి, సూర్యకాంతం, సంధ్య, గుమ్మడి డా. ప్రభాకరరెడ్డికూడా నటిస్తున్నారు స్టుడియో శ్రీసారథీస్, హైద్రాబాద్.

"హిమాలయకీ గోద్‌మే"

ప్రకాశ్ పిక్చర్స్‌వారు తయారు చేయనున్న అసాధారణ ప్రకృతి చిత్రం "హిమాలయకీ గోద్‌మే"నిర్మాణానికి అనువైన స్థలాల నిర్ణయానికి గాను గతవారంలో దర్శకుడు విజయ భట్ నిమ్‌లా వెళ్ళాడు. ఎక్కువగా బోట్‌డోర్ దృశ్యాలతోనే ఈ చిత్రం ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తారు. విజయ భట్, నిర్మాత శంకరభాయి భట్, సినిమా టోగ్రఫర్ ప్రవీణ్ భట్‌లు ఒక నెల దినాలపాటు కాంగ్రా, కుటా, చాంబా, గల్వోల్, కుమాన్, అల్మాడాల్లో పర్యటించి లొకేషన్స్ నిర్ణయిస్తారు. హిమాలయ కొండతెగల సంప్రదాయాలు, దుస్తులు, ఆభరణాలు, ఉత్సవాలు, సంగీత నృత్యరీతులుకూడా పరిశీలిస్తారు. ఈచిత్రంలో బాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, జయంత్, అచలసచదేవు, సప్రూ, జేవిడ్, ముక్రి, ఓంప్రకాశ్ నటిస్తారు. ఈచిత్రానికి రామూదేశాయి ఆర్టు కల్యాణ్‌జీ ఆనందజీ సంగీత, పీతేంద్ర సిన్హా రచన,

ప్రేమలోపడ్డ ఆగా

ఈమధ్య బొంబాయి సమీపానగల పాపై గార్డెన్స్‌లో హాస్యనటుడు ఆగా ప్రేమలోపడి డ్యూయెట్లుసాగించాడు. ఆగాతో పాటు ముంతాజ్ కూడ సయ్యాటగా పాటపాడింది, ప్రేమకేముంది? "జహాఁమిలే ధర్తీ ఆకాశ్" ఆగా ముంతాజ్‌ల ప్రేమ విహారాన్ని కిషోర్ సాహు సెల్యులాయిడ్‌లో ఎక్కించేశాడు. ఈచిత్రంలో రాజ్‌కుమార్, మీనాకుమారి, రెహమాన్, ఖైరూబాబ్, కిరానా, మురాద్‌లు నటిస్తున్నారు.

"హాలీడేఇన్ రంగూన్"

మన హిందీచిత్ర నిర్మాతలు భారత దేశాన్నంతా అక్రమించేశారుకదా! ఇక విదేశాల్ని కూడా ఆక్రమించేశారు. మార్కెట్ దృష్టితో భారతీయేతర ప్రాంతాల్ని శీర్షికల్లో ఇముడ్చడం అలవాటు చేసుకున్నారు' "లాస్ ఇన్ సిమా" వచ్చింది. "జీవన్ మే ఏక్ బార్ ఆనా సింగపూర్" అంటూ కొన్నాళ్ళక్రితం పాట సూదుప్రాంతాలు పోయింది. ఇప్పుడు డైరెక్టర్ నానాభాయిభట్ మనీఫర్స్ హారి "హాలీడే ఇన్ రంగూన్"ను బొంబాయి ఫేమస్ స్టుడియోస్‌లో తయారు చేస్తున్నాడు. పర్లీ సముద్రతీర దృశ్యాలిందులో ఉంటాయి. అశోక్‌కుమార్, రాణి, షైలేష్‌కుమార్, మనా ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు. చిత్రగుప్త సంగీతం.

నర్గిస్ "రాత్‌ఔర్ దిన్"

ఈమధ్య హిందీతార పద్మశ్రీ నర్గిస్‌కూడా నిని ప్రేక్షకులకు దూరమైనట్లనిపించింది. కానిమళ్ళీ ఆమెను "రాత్‌ఔర్ దిన్"లో చూడబోతున్నారు. ఎ. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ తయ్యారీ అయిన యీ చిత్రం స్వాతంత్ర్యదినోత్సవానికి విడుదలవుతుందని తెలుస్తున్నది. నిర్మాత అక్బర్ హుస్సేన్, దర్శకుడు, సబ్సేన్‌బోస్. సంగీత శంకర్-జైకిషన్. నాయికగా నర్గిస్ నాయకుడుగా ప్రదీప్‌కుమార్ నటిస్తున్న ఈచిత్రంలో ఇంకా ఫిరోజ్ ఖాన్, నాజ్, అన్వర్ హుస్సేన్, హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ, సులోచనా ఛటర్జీ, కె. ఎన్. సింగ్, రంజనా కదం, దేవీ ఫరీదాలు ఉన్నారు.

ప్రేంచంద్ "గోదాన్"

ప్రఖ్యాతనవలాకారుడు మున్షీప్రేంచంద్ వ్రాసిన "గోదాన్"నుచిత్రీకరిస్తున్న దర్శకనిర్మాత త్రిలోక్ జెట్లీ జూన్ నెలలో నిర్మాణం పూర్తిచేస్తాడని తెలుస్తున్నది, ఇదులో కామినీ కౌశల్, రాజ్‌కుమార్, మహమూద, సుభాషిణి, శశికళ, బిపిన్‌గుప్త, అచలసచదేవు, మదన్‌పురి, టున్‌టున్, రాగిణి నటిస్తున్నారు.

మూగ నిమ్మి

నిమ్మితార మాటలురాని మూగజానిగా తన నటనా సామర్థ్యాన్ని, భావభావ ప్రకటనవై కేంద్రీకరించి "ఆకాశదీప్"లో కనిపించబోతున్నది. ఫణిముజుందార్ దర్శకత్వాన తయారవుతున్న యీచిత్రంలో అశోక్‌కుమార్ నాయకపాత్ర ధరిస్తున్నాడు ఈమధ్య లతా, మహేంద్రకపూర్‌లు పాడిన ఒక డ్యుయెట్‌ను నదా' ధర్మేంద్రలతో చిత్రించారు. మహమూదు, సుభాషిణి, అచలసచదేవు, తరుణ్‌బోస్‌లు కూడా ఈచిత్రంలో ఉన్నారు.

పాకిస్తాన్ అక్కసు

పాకిస్తాన్‌కుళ్ళు భారతఫిలిం పరిశ్రమ మీదికూడా ప్రాకింది. భారత చిత్రాలను పాకిస్తాన్‌లో ప్రదర్శించనిస్తే పాకిస్తాన్‌డబ్బు ఇండియాకు చేరుతుందని పాకిస్తాన్ ఫిలిం పరిశ్రమ వారు కుళ్ళుపోళ్ళు పెట్టారు. పాకిస్థాన్ ఫిలింపరిశ్రమ కూడా అక్కడ భారత చిత్రం ప్రదర్శిస్తే నాశనమవుతుందట. అంటే గుమ్మిలోడికే ముక్కు సన్నాళ్ళు నిలుస్తుంది? అయితే ఒక్క భారత చిత్రాలనేనా పరాయిదేశ చిత్రాలన్నింటికీ యీనిషేధం వర్తిస్తుందా? భారతఫిలిమ్‌లను నిషేధిస్తేనేగాని లాహోర్‌లో ఫిలిం స్టుడియోలు తెరుచుకోవని పాక్ పరిశ్రమవారు సమ్మె ప్రారంభించారు. పాక్ అధ్యక్షుడు సమ్మెకు దిగుడుకు అంగీకరించాడు కూడా. అయితే పాకిస్థాన్ రాజకీయంగానే కాక విశ్వజనీనమైన కళారంగంకూడా భారతీయ ప్రగతిని సహించలేకపోతున్నదన్నమాట!

"రష్యన్ మిరకిల్"

ఆర్మన్ ఫిల్మ్‌వర్క్సు వారు తన్నీరు ఫ్రిజో రన్ ఫిల్మ్‌లు నిర్మించిన "రష్యన్ మిరకిల్" అనే చిత్రాన్ని సోవియట్ ప్రజలు' పత్రికలూ ఈ సంవత్సరం ప్రారంభ ప్రదర్శనకు ఆహ్వానించారట. ఇది ఇద్దరు దర్శకులూ యూ సాన్యుబెంటరీ చిత్రాన్ని నిర్మించారని 4వ వత్సరాలు పట్టింది. పబ్లిసిటీ చేశారు. సాగిచిన సుదీర్ఘ ప్రగతి ఈచిత్రంలో చూపడమే చిత్రం విశేషం.



భారత ప్రభుత్వానికి ఉక్కుపలకలు, ఉక్కు ఉత్పత్తుల కొనుగోలుకై ఇటీవల 4.5 కోట్లు బుణంఇస్తూ బ్రిటన్‌తో ఒప్పందం కుదిరింది. బ్రిటిష్ హైకమీషనర్ గోరెబూత్, భారతార్థికశాఖ కార్యదర్శి ఎస్. కె. ఝూలు సంతకాలు చేశారు.

తెలుగు వెలుగు

ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలు

ఆర్యా!

ఈనెల 26 న హైదరాబాదులో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ తాలూకు ఎన్నికలు జరిపించేనిమిత్తం ఒక పర్యవేక్షకుని కాంగ్రెసు నాయకత్వ హోదాలో పంపవలసిందిగా ప్రధాని నెహ్రూను కోరుతూ తీర్మానించింది.

రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థల ఎన్నికలు నిర్వహించుటకై శ్రీ తులసీదాస్ జాదవ్ గారిని యిదివరకే కాంగ్రెస్ హైకమాండు వారు పంపియున్నారు. శ్రీతులసీదాస్ జాదవ్ గారిని ఉపేక్షించి యింకొకరిని పంపవలసినదని కోరడం ఎంతవరకు సమంజసమో పెద్దలుఆలోచించాలి.

రాష్ట్ర కాంగ్రెస్‌లో యీనాడు పర్యవేక్షణ ముఖ్యులకు ముఖ్యులైన వ్యక్తులంతా వుండగా హైకమాండు వారిని యీ విషయమై అర్థించుటలో భావమేమిటో తెలియుటలేదు శ్రీమంతెన వెంకట్రాజుగారు చెప్పినట్లుగా రాష్ట్ర కాంగ్రెస్‌లోని యిరువర్గాల ధ్యేయ సామరస్యం చేకూర్చవలసినదని శ్రీనీలం సంజీవరెడ్డిగారిని రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం కోరివున్నట్లయితే ఎంతో బాగుండేది.

రాష్ట్ర రాజకీయాల పూర్వాపర సందర్భాలను సంపూర్ణంగా అవగాహన చేసుకొని ముఖ్యమంత్రి పదవి నిర్వహిస్తున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యిరువర్గాల మధ్య సామరస్య సాధనకు అర్హులైన వ్యక్తి. ఇప్పటికైనా మించిపోయి నదిలేదు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం యీ విషయాన్ని పునరాలోచించి సామరస్య సాధనకై శ్రీ నీలం సంజీవరెడ్డి గారిని కోరుట మంచిదని అభిప్రాయపడుచున్నాను."

ఇట్లు

టి. కోటయ్య

ప్రధాన కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర జాతీయచేనేత కాంగ్రెస్.

ఆగమ ధార్మిక విజ్ఞానావశ్యకత

వైఖానస పండిత పరిషత్తు తరగతులు

తెనాలి, మే 30

శ్రీ వైఖానస పండిత పరిషత్తు యాజమాన్యమున తెనాలి శ్రీ పంచముఖాంజనేయ స్వామివారి దేవాలయంలో "ఆగమ ధార్మిక విజ్ఞాన" తరగతులు జరిగిన సందర్భమున ఈనెల 19 వ తేదీ "ఆగమ వాచస్పతి" శ్రీ ఆర్. పార్థసారథి అయ్యంగార్ అధ్యక్షతను బహిరంగ సమావేశము జరిగినది.

సమావేశములో తిరుపతి దేవస్థాన స్థాన విద్వాంసులు "శ్రీ వేదాంతం జగన్నాథాచార్యులు" స్నాతకోపన్యాస మిచ్చుచు భారతీయ సంస్కృతి స్వరూపమును, ఉత్తమ విద్య ప్రయోజనమునూ, వివరించి ఘనావుడు ఉత్తమ గతిని పొందుటకు కర్మజ్ఞానములు రెండును రెండు చరణములవంటివని సోదాహరణముగా ఉపన్యసించిరి.

పరిషత్ కార్యదర్శి, సిద్ధివేటి ప్రభుత్వ కళాశాల సంస్కృతాంధ్రోపన్యాసకులు. "శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి" భారతీయ సంస్కృతిలో దేవాలయ సంస్థ ప్రత్యేకతను గూర్చి దేవాలయములలో అనుసరించుచున్న "ఆగమములు" మొన్నత్యమును గూర్చి ఉపన్యసించారు. ప్రాచీన కాలమునుండి చరిత్రను పరిశీలించినచో వలము ఆధ్యాత్మిక తత్వమునకు అనుకూలపడుటయే కాక దేశము

లండన్ జూలోని "లయన్" అను పులిపిల్ల. 18 మాసాల ప్రాయం బరువూ పుష్టిగాఉన్నా దీన్ని బయటకు తీసుకువచ్చారు. ఇది చూడవచ్చిన వారితో దోబూచులాడుతుంటుంది.

ధ్యేయమగు. అఖండత్వమునకు కూడా ఈ దేవాలయములు అపారముగా తోడ్పడు నట్లు గుర్తుగనగల్గినవి.

ప్రధాన కార్యదర్శి "శ్రీ నీలి రామాచార్యులు" చదివిన సమర్పణ పిమ్మట ఇంగ్లీషులో "శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యుల" శాంతి సూక్త పఠనముతో సమావేశము ముగిసినది.

మహిళాప్రపంచం

సంఘసేవకు ఎటువంటి మహిళలు అవసరం?

దానికెంతకురా చదువు? చదివినంతకరకూ చాలు, ఆడపిల్లలకి ఎక్కువ చదువు ఎందుకులని ప్రక్క ఇంటి ముసలమ్మ వంట ఇంట్లో వత్తులు చేసుకుంటూ మనుమరాలి చదువు గురించి మాట్లాడుతోంది. పాపం పరీక్ష ప్యాసై ఆలమ్మాయి ఎంతో సంతోషంగా కాలేజీకి వెళ్ళవచ్చు ఊహలు కన్నపన్నీ—ముసలమ్మగారి మాటలతో తేలిపోయినట్లయింది. ఆమె అభిప్రాయంలో ఆడపిల్లలు చదివి ఉద్యోగాలు చెయ్యాలా, ఊళ్ళు ఏలాలా అని అనుకుంటాను నిజమే. తీవ్రంగా ఆలోచిస్తే ఈ చదువుకున్న చదువును స్త్రీలు, ఎంతవరకూ సద్వినియోగము చేయగలుగుతున్నదీ ఒకసారి ప్రశ్నించుకుందాం.

స్త్రీలు ఈ కాలములో పురుషులకన్నా కూడ బాగా పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నారు. కాని కొంతమంది కి ఈ విద్యవల్ల ధనార్జన దృష్టి ఎక్కువవుతున్నది. ప్రతివాళ్లు అవసరమున్నా లేకున్నా ఇంత చదువు చదువుకున్నాముకదా అని ఇంట్లో గోళ్లుగిల్లుకుంటూ కూర్చునే కన్నా ఉద్యోగము చేస్తే మంచిది కదా అని ఉద్యోగాలకు బయలు దేరుతున్నారు. కాని ఈ ఉద్యోగాలు నిజముగా ఎవరికి అవసరమో, ఎవరికి అనవసరమో కూడ నిర్ణయించలేక పోతున్నారు.

స్త్రీకి విద్య తప్పకుండా ఉండవలసినదే. కాని విద్యావతి అయిన ప్రతిస్త్రీ తప్పకుండా ఉద్యోగం చేయాలా అన్నది ఆలోచించవలసినదే. స్త్రీ ఇంటికి గృహిణి-గృహిణీత్వం అమెకు వెన్నతోపెట్టిన విద్య. తన ఇల్లు, తన భర్త, తన సంసారము వీటిని చక్కబెట్టుకోవటమే ఆమె ప్రథమ కర్తవ్యము. కాని ఉన్నతవిద్యను అభ్యసించి తన భర్తను, సంసారాన్ని ఇబ్బందులకు సడ్డుబాట్లకు వదిలి ఉద్యోగము చేసుకుంటూ బ్రతకగలగడం సంభవమే కావచ్చు గాని ఔచిత్యపూర్వకమేనా అని యోచించాలి, అత్యవసర పరిస్థితులు వచ్చి సంసార భారం భర్త ఒక్కడూ మోయలేని పరిస్థితులలో స్త్రీ తానుకూడా తోడ్పడడానికి తనవిద్యను విజ్ఞానాన్ని వినియోగించుకోవచ్చును. తానుకూడ ఏదో వృత్తినైపుణ్యాన్ని సాధించి, ఉద్యోగం చూసుకొని వేడినీళ్ళకు చన్నీళ్ళు అన్నట్లుగా సుఖ సంసార నిర్వహణకోసం పాటుపడవచ్చును. కాని భర్త మంచిగా ఆర్జనపరుడై ఉండి, స్థిరాస్తికూడాకొద్దో గొప్పో ఉంటే పెక్కురు సంతానమూ ఉండనప్పుడు అతని భార్య ఉద్యోగానికిఎగబడితే న్యాయమా? ఇక లేకపోతే పరోదాకు తగ్గ కాలక్షేపముకోసం ఒక వ్యానిటీ బ్యాగ్ సంపాదించి సమాజ సేవ పేరుతో ఇల్లుపట్టకుండా తిరగడం కూడా కొందరు విద్యావతులు నేరుస్తున్నారని ఇప్పటికే గుసగుసలు పోతున్నారు.

విద్యావతులు ఉచితంగా బీదల పిల్లలకి తీరిక వేళలలో విద్య చెప్పవచ్చును, అన్ని దానాలలోకి విద్యాదానము చాలా గొప్పది అని పెద్దలు అంటారు, దానిని పోలినది లేకపోకటి లేదు. లేకపోతే సాహిత్య కృషి చేయవచ్చును. గౌరవప్రదమైన వృత్తికళలు ఏవైనా కాలము పృథా కాకుండా వేర్చుకోవచ్చును. ఇతరులకు నేర్పవచ్చును.

డబ్బుతో కూడిన పనికి తప్ప ఇటువంటి సమాజ సేవా కృషికి విద్యావతులు ముందుకు రావడం అభివృద్ధి కావాలి. ఆర్థిక స్తోమత లేనివాళ్లు డబ్బు తీసుకొని చేసే సేవను ఉన్నవాళ్ళు గౌరవనీయముగా చేయడం ద్వారా విద్యావతుల పట్లగల బాధ్యతలను నెరవేర్చుకోగలగాలి. అటు పెద్ద తరగతి ప్రజల నుండి కనీసపు తరగతి ప్రజల వరకు చదువుకున్న ప్రతి స్త్రీకి ఉద్యోగము చేయాలని ఉబలాటపడడం ఈ రోజులో అలవాటై పోయింది. నిజంగా చూస్తే పురుషులకన్న స్త్రీలే ఉద్యోగాలు

"రుక్మిణి"

ఎక్కువ కష్టంలేకుండా సంపాదించుకోగలుగుతున్నారు. కాని కొన్నాళ్లు పోతే విద్యావతులందరికీ ఉద్యోగాలు లభిస్తాయన్న గ్యారంటీ ఏమిటి? పురుషులతో పోటీపడి స్త్రీలు పురుషుల్లో నిరుద్యోగం పెంచుతున్నారన్న అపవాదు తప్ప స్త్రీలు ఉద్యోగాలు చేసే అలవాటు పెంచుకోడంవల్ల ఇంటగెలచి రచ్చ గెలువుమన్న సామెత జ్ఞాపకంలేదూ! తన సంసారాన్ని, తన భర్తని, తన పిల్లలని, తృప్తిపరచలేని స్త్రీ ఉద్యోగంలో ఎంత కష్టపడి పనిచేస్తే, అధికారులను మెప్పించి జీవితంలో సాధించగలిగేదే మంటుంది? చదువుకున్నందువల్ల కలిగిన విజ్ఞానాన్ని గృహస్థజీవితంలో ఉపయోగించి తన భర్తను పిల్లల్ని ఆనందపరచడంలోను గృహరంగంలోని బడ్జెటును నిర్వహించుకోడంలోను ఇరుగుపొరుగుకు వివేకవంతమైన మార్గంవైపు అభిరుచి కల్పించడంలోను నేర్పు చూపాలి. ఈనాడు కూడా ఎంతోమంది స్త్రీలు సాంఘిక జీవితాన్ని చక్కబరుచుకుంటూ భర్తకు అనుగుణంగా నడుచుకుంటూ సంఘసేవ చేస్తున్నారు. విద్యావతి అయిన స్త్రీ గృహం కేవలం ఒక నాల్గు గోడల మధ్య ఉన్న ఇల్లుకాదు, అదొక సాంస్కృతిక కేంద్రం కావాలి. సంఘాన్ని సంప్రదాయ బద్ధంగాను, సాంస్కృతిక స్వరూపంగాను మలచగలిగిన శక్తి పురుషునిపక్షాన్న స్త్రీ వద్దనే అధికమని మనం గమనించాలి.

చదువుకున్నవాళ్ళు తిరని అహంకారముతో సంసారాలను పాడుచేసుకున్న సంఘటనల్ని ముసలమ్మలు చెబుతుంటారు. ముసలమ్మల మాటలు నేటి అభిరుచుల్ని రూపించకపోయినా అనుభవా

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం
మహబూబ్‌నగర్ - (అం. ప్ర)

ప్రకటన

ఈ జిల్లాలో దిగువ సూచించిన ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలల తెలంగాణ ప్రాంతపు అభ్యర్థులకు 1968-69 సం॥ నుండి ప్రారంభించబడుచున్న (2) సంవత్సరముల కోర్సు (కొత్త వారికి) తెలుగు మీడియమ్‌లో దిగువ శిక్షణ కోర్సులలో ప్రవేశమునకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల మహబూబ్‌నగర్ (పురుషులకు):

	లభించబడు సీట్ల సంఖ్య	స్టయి పెండ రిక్	స్టయి పెడ్ లేనివి	రిమార్కులు
(ఎ) కొత్త వారికి 2 సం॥కోర్సు, సెకండరీ గ్రేడ్ బేసిక్ శిక్షణకోర్సు.	100	70	30	నిమ్న జాతులు కూడ తరగతుల వారికి 10% రిజర్వేషన్‌తో సహా
(బి) కొత్త వారికి 2 సం॥కోర్సు, హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ శిక్షణకోర్సు.	50	35	15	

II. ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల గద్వాల:

కొత్త వారికి 2 సం॥కోర్సు, హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ శిక్షణకోర్సు.	50	35	15	"

సెకండరీ గ్రేడ్ బేసిక్ శిక్షణకు కోరబడిన కనీస విద్యాయోగ్యతలు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన హెచ్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష.

హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ శిక్షణకు కోరబడిన కనీస విద్యాయోగ్యతలు :-

(ఎ) హాయ్యర్ సెకండరీ లేక ఎం. పి. హెచ్. ఎస్. పరీక్ష తప్పిన.
(బి) హెచ్. ఎస్. సి. తప్పిన.
(సి) 5 వ ఫారం ప్యాసు (10 తరగతి ప్యాసు)
(డి) 4 వ ఫారం ప్యాసు (9 తరగతి ప్యాసు)
(ఇ) 8 వ ఫారం ప్యాసు (8 తరగతి ప్యాసు)

ఎన్నికయిన అభ్యర్థులకు సెకండరీ మరియు హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ శిక్షణకు నెలకు రు: 35/- మరియు రు: 30/- స్టయిపెండ్ యివ్వబడును.

రెండు శిక్షణకోర్సులకు అభ్యర్థుల వయస్సు: 1-7-1968 కు 15 నుండి 25 సం॥ల మధ్య వుండవలెను.

పై శిక్షణకోర్సుకు ఎన్నికయిన అభ్యర్థులు తప్పనిసరిగా హాస్టల్‌లో వుండవలెను.

పై నిబంధనలు పూర్తి చేసినట్టి అభ్యర్థులు మరియు 1968 జులై 1 వ తేదీ నుండి ప్రారంభించబడు శిక్షణకోర్సులో ప్రవేశించదలచే అభ్యర్థులు తమ విద్యాయోగ్యతల సర్టిఫికెట్లు మరియు కోరబడిన ఇతర సర్టిఫికెట్ల కాపీలు జతపరచి దిగువ ఫారంలో దరఖాస్తులు పూర్తి చేసి అభ్యర్థులు యిష్టానుసారం మహబూబ్‌నగర్ (పురుషులు) గద్వాల (పురుషులు) శిక్షణ పాఠశాలల అధికార్లకు దరఖాస్తులు అందజేయవలెను.

1. విద్యాయోగ్యత సర్టిఫికెట్
2. నివాసపు సర్టిఫికెట్
3. కమ్యూనిటీ సర్టిఫికెట్
4. వయస్సు సర్టిఫికెట్
5. నడవడి సర్టిఫికెట్
6. మార్కుల పత్రము

దరఖాస్తు ఫారం

సెకండరీ/ హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ శిక్షణ 2 సం॥ కోర్సు

1. అభ్యర్థి పేరు (పెద్ద అక్షరములతో పూర్తి పేరు)
2. తండ్రి పేరు
3. విద్యాయోగ్యతలు, మాతృభాష (సర్టిఫికెట్ కాపీలు జతపరుచవలెను.
4. పుట్టిన తేది, వయస్సు 1-7-68 కు
5. కులము
6. అభ్యర్థి శిక్షణ పొందదలచిన శిక్షణ పాఠశాల పేరు
బి. టి. ఎస్. (పురుషుల) మహబూబ్‌నగర్/ గద్వాల.
7. శిక్షణ పేరు
సెకండరీ/ హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్.
8. అభ్యర్థి పూర్తి అడ్రసు.
9. శిక్షణ పూర్తయిన తరువాత 5 సం॥ కాలం ఉపాధ్యాయుడుగా విద్యాశాఖలో పనిచేయుటకు అగ్రిమెంటుబాండ్లు మరియు సెక్యూరిటీబాండ్ల నిమ్పుటకు అభ్యర్థి సిద్ధపడియున్నాడా?
10. ఎవయిన రిమార్కులు.

తేది.....1968 దరఖాస్తుదారుని సంతకం

హెడ్ మాస్టర్, బేసిక్ శిక్షణ పాఠశాల (పురుషులు)
మహబూబ్‌నగర్/ గద్వాల.

నోటు :- 1. నిర్ణీతఫారంలో బేసిక్ శిక్షణ పాఠశాలల అధికార్లకు దరఖాస్తులు అందజేయుటకు ఆఖరి తేది: 15-6-1968 మరియు
2. ఇంటర్‌వ్యూల తేది సమయము.
(ఎ) మహబూబ్‌నగర్ బేసిక్ శిక్షణ పాఠశాల (పురుషులు) 1968 జూన్ 18 మరియు 19 తేదీలు ఉ॥ 11-0 గం॥
(బి) గద్వాల బేసిక్ శిక్షణ పాఠశాల:- 1968 జూన్ 21 తేదీ ఉ॥ 11-0 గం॥
3. అభ్యర్థులు తమ ఎన్నిక పరిశీలన లేకుండా తమ స్వంత ఖర్చులపైన ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను.

జిల్లా విద్యాశాఖాధికారి
మహబూబ్‌నగర్ (అం. ప్ర.)

8 వ మహత్తర సంయుక్త వారము!
వాల్టా ప్రొడక్షన్స్:
పరువు ప్రతిష్ఠ
సాగర్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు లక్ష్మీ- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్టు
—వాణి రిలీజ్.

పాకిస్తాన్ "దివాళాకోరు ధోరణి"

వాషింగ్టన్ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, మే 30

కాశ్మీరు సమస్యపై పాకిస్తాను ధోరణి "పూర్తిగా దివాళాకోరు"గా వుందని అమెరికా ప్రభుత్వాధికారులు గమనించారని వాషింగ్టన్ ఈవినింగ్ స్టార్ (మే 25) లో ఆ పత్రిక ప్రతినిధి శ్రీ ఎర్లుబాస్ వ్రాశారు.

"పాకిస్థాన్ విధానాలపట్ల నెహ్రూ నిర్లక్ష్యం" అన్న శీర్షిక క్రింద యీ వార్త్యక వార్తా సమీక్ష ప్రచురితమయింది.

"కాశ్మీరు సమస్య పరిష్కారము కాకుండా, అడ్డుపుల్లలువేసి కాశ్మీరు చర్చలకు మంగళం పాడుతుంది పాకిస్థాన్. పదిపిమైనా, భారత దేశానికి తీర్థ కాలిక సైనిక సహాయం భారీ ఎత్తునఅందుతుందని వారంటున్నారు" అని శ్రీవాస్ తన సమీక్షలో వ్రాశారు.

"ఇండియా- కమ్యూనిస్టు చైనాల పట్ల పాకిస్తాను విధానాలు వైరుధ్యముతోకూడి ఉన్నాయని అమెరికా ప్రభుత్వం భావిస్తూ ఉండడంవల్ల అమెరికా అధ్యక్షులు, కెన్నడీ- పాకిస్తాను అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌ల మధ్య సయోధ్య నానాటికి తీసికట్టు నాగంభొట్టుమోస్తరుగా ఉంది. కమ్యూనిస్టు చైనా ప్రమాదం గోరంతలు కొండంతలుగాచేసి వర్ణించబడుతోందని అందువల్ల ఇండియాకు అమెరికా సైనిక సహాయం చేయనవసరంలేదని ఈమధ్య పాకిస్తాన్ చౌత్య ప్రతినిధులు సాగిస్తున్న ప్రచారం విదేశాంగశాఖను కలవరపెడుతోంది. కమ్యూనిస్టు చైనా వట్ల పాకిస్తాను అనుస్యూతంగా అనుసరిస్తూ వచ్చిన ధోరణికి ఇది విరుద్ధం. అంతేకాదు, దక్షిణాసియాలోకమ్యూనిస్టు చైనా చిచ్చుపెడుతుందన్న అమెరికా అంచనాలకుకూడాఇదివిరుద్ధమే.

"కాశ్మీరు సమస్యపై చర్చలు జరిపేందుకు భారత దేశాన్ని ఒప్పించవలసిందని పాకిస్తాన్ చిరకాలముగా అమెరికాపై ఒత్తిడి తెస్తోంది. తీరా, ఆ చర్చలు ప్రారంభమయ్యేసరికి పాకిస్తాను వాటికి అడ్డు తగులుతోందని అమెరికా ప్రభుత్వాధికారుల అభిప్రాయం. ఇటీవల జరిగిన సైనిక సహాయ ఒప్పందాల క్రింద భారత దేశానికి అందజేయబడే ఆయుధాలు కమ్యూనిస్టు చైనాను ప్రతిఘటించడానికి మాత్రమే వినియోగించబడతాయని భారత ప్రభుత్వం వ్రాసి యిచ్చింది. "పాకిస్తాన్ ధోరణి పూర్తిగా దివాళాకోరుగా వుందని అమెరికా ప్రభుత్వం గుర్తించింది." కాశ్మీరు సమస్యా పరిష్కారాన్ని భంగపరిచి, కాశ్మీరు చర్చలకు మంగళం పాడుతుంది పాకిస్తాన్. అయినా భారత దేశానికి భారీ యెత్తున దీర్ఘకాలిక సైనిక సహాయం అందుతుంది, అని అధికారులు అంటున్నారు అని ఆ పత్రిక వ్రాసింది.

దేశ నాయకత్వంపట్ల కాంగ్రెసుకు నూతన దృక్పథం ఏర్పడాలి

శ్రీ గురుపాదస్వామి విమర్శ

బొంబాయి, మే 30

"మధ్యప్రదేశ్ మంత్రిమండలి విస్తరించబడింది. ఆ ధ్రప్రదేశ్ మున్నగు మరికొన్ని రాష్ట్రాల్లో మంత్రిమండలుల విస్తరణకయి ఒత్తిడి జరుగుతున్నది. ఇదంతా చూస్తుంటే దేశము ఎదుర్కొంటున్న అవాంతర పరిస్థితి రాష్ట్రనాయకులపట్ల ఎట్టి ప్రభావాన్నీ వేయలేదనిపిస్తున్నది"అని ప్రజా సోషనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గము సభ్యుడు పార్లమెంటు సభ్యుడునగు శ్రీ ఎస్.ఎస్. గురుపాదస్వామి నేడు ఇక్కడ అభిప్రాయం వ్యక్తపరిచారు.

దేశములో ఆంతరంగికశక్తులనుండి బైటిశక్తుల నుండి ఎదురవుతున్న భావాలెంతిల్ని ఎదుర్కోవడానికి ప్రజల్ని తయారుచేయవలసిన అవకాశాల్ని కోల్పోతున్నట్లు శ్రీ గురుపాదస్వామి విమర్శించారు. అవాంతర పరిస్థితిని అసమర్థంగా పొరబాటు పద్ధతులతో వాడుకుంటున్నాం. పరిపాలనా యంత్రాంగం బాగుపడలేదు. అసామర్థ్యాన్ని అవినీతిని తొలగించడం జరుగలేదు. సత్వరము నిర్ణయాలకు దేశము అలవాటుపడలేదు. పాలసీనిర్ణయాల్లో ఇదమిత్థమైన ఖరి కనిపించడంలేదు అని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

దేశరక్షణకు మానవశక్తిని, పరికరాలను సమీకరించుకోడంలో కూడా ఈ అవాంతర పరిస్థితి సద్వినియోగము కాలేదని ఆయన అన్నారు.

ఇటీవలి ఎన్నికల్లో ప్రధానమైన చోట్ల కాంగ్రెసు ఓడిపోవడంవల్ల దేశ నాయకత్వంపట్ల ఒక కొత్త దృక్పథాన్ని కాంగ్రెసు అలవర్చుకోవలసి ఉన్నట్లు వ్యక్తమౌతున్నదని శ్రీ గురుపాదస్వామి అభిప్రాయం వెల్లడించారు. ఈ అవకాశాలలోనే కేంద్రములోను, రాష్ట్రాల్లోనూ కూడా ప్రభుత్వ యంత్రాంగములో సామర్థ్యాన్ని అధికంచేయడానికి పూనుకోవాలని ఆయన సూచించారు.

సంజీవరెడ్డి కాలనీలో 2వందల చౌక ఇండ్లు

గుజరాత్ గవర్నర్‌చే ప్రారంభోత్సవం
షాపింగ్ సెంటర్‌కు శంకుస్థాపన కూడా

హైదరాబాదు, మే 30

సంజీవరెడ్డి నగర్‌లో తక్కువ ఖర్చుతో నిర్మించబడ్డ ఇండ్ల కాలనీకి గుజరాత్ గవర్నరు నవాజ్ మెహదీ నవాజ్‌జంగ్ నిన్న సాయంత్రము ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాంతములోనిర్మించనున్నవంబడ్డ షాపింగ్ సెంటరుకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరయిన ప్రముఖులలో కాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఆర్థిక మున్సిపల్ వ్యవహారాల కార్మికశాఖల మంత్రులు శ్రీయుతులు కాసుబ్రహ్మానందరెడ్డి, ఆరుపాటి వెంకట్రామయ్య, వి.వి. గురుమూర్తి ప్రభృతులు కలరు.

గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ ప్రసంగిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తానొక ప్రజాసేవకుడనన్న దృక్పథంతో పేద ప్రజానీకం శ్రేయస్సుకొరకు యెనలేనికృషి చేశారన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తూ ముఖ్యమంత్రి సేవా నిరతికి గుర్తింపుగా ఆయన పేరిట తక్కువ డబ్బుఖర్చుతో కూడుకున్న యీఇండ్ల కాలనీని పేదల కొరకు నిర్మించటం గమనార్హమన్నారు. కాలనీ వాసులు తాము కాపురముంటున్న యీ టికి నెలకు సుమారు రు. 8లు బాడుగగా చెల్లించాలన్న నిర్ణయం చేయబడిందన్నారాయన.

పేదప్రజలకొరకు తక్కువఖర్చుతో నిర్మించబడ్డ యిండ్లకాలనీ దేశములో యిదే మొదటిది కాగలదని, గుజరాత్ రాష్ట్రములో కూడ యిదే మాదిరిగా కాక యిండ్ల కాలనీలు నిర్మాణము యేట్లు ప్రయత్నించ సంకల్పించామన్నారాయన. ప్రజలు పొర జీవితము అంటేయేమిటో అర్థముచేసుకోడానికి వీలుగా పొరజీవిత విధులు పేర్కొనబడ్డ ఫలకాలను (బోర్డులను) కాలనీలో వుంచుటకు పూనుకోవలసిందని గుజరాత్ గవర్నర్ వసాసింగ్‌బోర్డు అధికారులకు సలహాయిచ్చారు. కాలనీ వాసుల తోడ్పాటుతో షాపింగ్ సెంటరులో సహకార వినియోగదారుల స్టోర్సును యేర్పాటుచేసి తద్వారా పరస్పర ప్రయోజనాలు పొందేటట్లు చూడవలసిందని ఆయన సూచించారు.

వసాసింగ్‌బోర్డు, శ్రీ ఎ. రాఘవరెడ్డి (బోర్డు అధ్యక్షులు) సహాయంతో మేలుచేకూర్చుటకై యితోధికముగా సేవచేయగలదన్న ఆశాభావాన్ని గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీ నవాజ్ జంగ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి తమ అధ్యక్షప్రసంగంలో నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ హైదరాబాదునుసుందరనగరంగా రూపొందించుటకయి చేసిన కృషిని ప్రస్తావించి బంజారాహిల్స్‌ను ఒక అందమైన కాలనీగా మార్చినవ్యక్తి ఆయనయే నన్నారు.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనరుగావున్న కాలంలో నవాబ్ సాహెబ్ నగరము అభివృద్ధి కొరకుతీసుకొన శ్రద్ధాసక్తులను సేవా నిరతిని సభాధ్యక్షులు ప్రస్తుతించారు. భారత దేశము స్వతంత్రమైన తర్వాత దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని హైద్రాబాదులో పెక్కు అభివృద్ధి కార్యక్రమాల అమలుపూర్తి అయినదని ఆయన చెప్పారు. నగరములో గృహవసతిలేక నిరాశ్రయులుగావున్న పేదప్రజలకు తలదాచుకోడానికి వసతి కల్పించుటకయి వసాసింగ్‌బోర్డు ఇండ్ల కాలనీలను నిర్మిస్తున్నదని యీ కృషి విలువయినదని ప్రణాళిక మంత్రి తెలిపారు.

వసాసింగ్‌బోర్డులోని ఒక సభ్యుడు శ్రీ మక్దుంమొహియుద్దీన్ ఎం.ఎల్.సి. వందన సమర్పణచేస్తూ వసాసింగ్‌బోర్డు చేస్తున్న కృషిని వివరించారు, కార్యక్రమం ప్రారంభంలోబోర్డుఅధ్యక్షులు శ్రీ ఎ. రాఘవరెడ్డి ముఖ్యఅతిథులకు ఆహూతులకు స్వాగతము చెబుతూ తక్కువ ఖర్చుతో యీ యిండ్ల కాలనీని నిర్మించుటకయి చేసిన కృషిని వివరించి కొన్న చర్యలను ప్రస్తావించారు.

నాలుగు వందల యిండ్ల నిర్మాణముతో యీ కాలనీ యేర్పాటుచేయుటకు పూనుకోవటము జరిగినదని 800-1800 చ॥అ॥ల స్థలంలో 12వివిధ రకాల నమూనాలలో యీ యిండ్లు నిర్మించబడ్డాయని శ్రీ రాఘవరెడ్డి తెలిపారు, మధ్యతరగతి ఆదాయపరుల గృహావసరాలకు క్రింద నిర్మించబడ్డ ప్రతి యిటికి రు. 80 వేలు, తక్కువఆర్థనా పరుల వసతికొరకు నిర్మించబడ్డ ఇంటికి రూ, 15 వందలు పెట్టించబడ్డాయని ఆయన చెప్పారు. కాలనీలో మధ్యతరగతి ఆదాయ వరుల కొరకు 120 యిండ్లు, తక్కువ ఆర్థనావరుల కొరకు 2 గదుల యిండ్లు 40, ఒక గదిగల యిండ్లు 40 చొరగా నిర్మించబడ్డ యిండ్లు 200లని వసాసింగ్‌బోర్డుఅధ్యక్షులు వివరించారు.

హాఫీజ్ ఓటమికి హైకమాండుదేబాధ్యత

కేంద్రమంత్రి రాజీనామా నివ్వనవసరంలేదని డా॥ లతీఫ్

హైద్రాబాద్, మే 30

అమ్రోహా నియోజకవర్గములో ఎన్నికల ఫలితం ప్రధాని శ్రీ నెహ్రూ విధానాలపట్ల ప్రజల తిర్పునకు నిదర్శనమని చిత్రించడానికి చూస్తున్న ప్రయత్నాలను ప్రముఖ విద్యావేత్త డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ వ్యతిరేకించారు. అమ్రోహా వ్యవహారాన్ని ప్రతిష్ఠా వ్యవహారంగా పరిగణించరాదని కేంద్రమంత్రి పదవినుండి హఫీజ్ మహ్మదు ఇబ్రాహీం రాజీనామా చేయించరాదనిఅబ్దుల్ లతీఫ్ నిన్నక్కడ పత్రికా గోష్ఠిలో అన్నాడు. ఉప ఎన్నికకు అనుచిత ప్రాధాన్యం అంటగట్టరాదనికూడా ఆయన అన్నారు. ఈనాడు రాజకీయాలలో ఓటుకు తన పాత్ర ఏమిటో తానింకా పూర్తిగా తెలుసుకోగలిగిన చైతన్యానికి రాలేదు కాబట్టి ఓటరును ఆకర్షించడానికి ప్రతి పార్టీ ఎలా వ్యవహరిస్తుందో అందరికీ తెలుసు. ప్రస్తుత స్థాయిలో మన అభివృద్ధి పొందిన ప్రజాస్వామ్యపు నైతిక సిద్ధాంతాలను అమలు పరుచుకొనే వీలులేదు. ఇదిగా అమ్రోహా ఒక్కటే భారతదేశంకాదు లేదా అని డా॥ సయ్యదుఅబ్దుల్ లతీఫ్ అన్నారు.

అమ్రోహాలో కాంగ్రెసు ఓడిపోయి దంటే స్వయంకృతాపరాధమేనని ఆయన భావించాడు. ప్రతిచోట కాంగ్రెసు అంతరంగిక విభేదాలతో నిండి పోయి ది. కాంగ్రెసు పైకి మాండు ఇస్పటికైనా సమయము మించిపోకమునుపే ఆత్మవిశ్వాసాన్ని పూనుకోకపోతే క్రమముగా కాంగ్రెసు దేశప్రగతి శీలశక్తిగా శక్తిని కోల్పోతుందిఅని డా॥సయ్యదు అబ్దుల్ లతీఫ్ హెచ్చరించాడు. హఫీజ్ మహ్మదు ఇబ్రాహీం ఓటమికి కాంగ్రెసు పైకమాండుదే బాధ్యత అనికూడా ఆయనపేర్కొన్నాడు. ఈ పరిస్థితుల్లో హఫీజ్‌మహ్మదుఇబ్రాహీం రాజీనామా ఇవ్వాలని ప్రధాని, ఇతర మంత్రులు కోరడం, ఆయన ఇవ్వడం దురదృష్టమనీ దీనివల్ల తీవ్ర పరిణామాలేర్పడుతాయనీ కాగా ఆయనను రాజీనామాచేయ నివ్వరాదనీ లతీఫ్ అన్నాడు.

సికింద్రాబాదు టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్ నూతన పాలక వర్గం

సికిందరాబాదు, మే 30

ఈ 1వ జరిగిన సికింద్రాబాదు టెలిగ్రాఫ్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు చెందిన టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో క్లబ్ నూతన పాలక వర్గానికి యీ క్రిందివారు యెన్నికయినారు. అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎ. డబ్లు సి ర్స్. టి.డబ్లు హైజెక్, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ వి. రామచంద్రన్ శ్రీ ఎస్. పి. రాజేశ్వర రావు, కోశాధికారి శ్రీ వి. శంకరయ్య, ఆడిటర్ శ్రీ కె. నరసింహారావు క్రీడా సాంస్కృతిక శాఖల కార్యదర్శులు శ్రీయుతులు కె. అన్నపూర్ణా, ఎ. బాబూరావు, లైబ్రేరియన్ శ్రీ యం. గోవిందస్వామి కార్యవర్గ సభ్యులు;- శ్రీయుతులు ఆర్. యం గండయ్య, ఎస్.యం. జాషా, టి.సి పాట్రిక్స్, కె.వి. నారాయణ, ఆర్ సత్యయ్య.

క్లబ్ సర్వసభ్యసమావేశానికి శ్రీ ఎ.డబ్లు. పీటర్స్ అధ్యక్షత వహించారు.

గుంటూరు జూట్‌మిల్ కార్మికుల సమ్మె

గుంటూరు, మే 30

గుంటూరులోని భజర గణపనాగ మిల్లు కార్మికులు 1400మంది నిన్నటి నుండి సమ్మె ప్రారంభించారు.

ఏడాదికి 15రిసాల వేతనబోనస్సును మూడేళ్ళకు బోనస్ ప్రకటించాలన్న డిమాండుపై కార్మికులు ఈ సమ్మె ప్రారంభించారు.

అసిస్టెంటు లేబర్ కమీషనర్ నిన్న ఫ్యాక్టరీస్‌కు వెళ్ళి పోలీసుబందోబస్తుతోను, కార్మికులతోను విడివిడిగా చర్చలు జరిపారు.

కెన్యా పార్లమెంటులో కానూను పూర్తి కంట్రోల్

నైరోబీ, మే 30

కెన్యా సెనేటుకు ఎన్నికైనవారిలో స్వతంత్రులిద్దరు తాము "కాను" పక్షములో చేరుతున్నట్లు ప్రకటించడంతో ఎగువ సభలో కూడా కాంగ్రెసు నాయకత్వాన గల కానూ పక్షానికి కంట్రోల్ లభించింది. 48 మంది సభ్యులుగల కెన్యా సెనేటులో కానూ పక్షానికిప్పుడు 20 స్థానాలు లభించాయి. ప్రతిపక్షం "కాను"కు 16 స్థానాలు ఆఫ్రికా పీపుల్స్ పార్టీకి 2 స్థానాలు లభించాయి.

కెన్యా ప్రతినిధుల సభలో మొత్తం 112 స్థానాలున్నాయి. అందులో కానూ పక్షానికి70స్థానాలులభించాయి. ప్రాంతీయ అసెంబ్లీలు ఆరింటి కానూ మూడు అసెంబ్లీల్లోనూ, కాకురు మూడు అసెంబ్లీలోనూ కంట్రోల్ లభించింది. 7వ ప్రాంతీయ అసెంబ్లీకి సోమాలీల ఆందోళన వల్ల ఎన్నికలు జరుగలేదు.

కుటుంబ నియంత్రణ పథకం ఫలితాలు

కృషి నిర్విఘ్నంగా సాగితే అందిరాగలవని కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి సౌందరం రామచంద్రన్

హైదరాబాదు, మే 30

కేంద్ర విద్యాశాఖ ఉప మంత్రిణి డా॥ (శ్రీమతి) సౌందరం రామచంద్రన్ నిన్న యిక్కడ జరిగిన రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంస్థ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ పథకం అమలు జరుపుటకై జరుగుతున్న కృషి సంతృప్తికరంగా సాగే పక్షంలో అది జయప్రదం కావటమే కాక మంచి సత్ఫలితాలనివ్వగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

సమావేశ ప్రాంగణములో కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి రామచంద్రన్‌కు భారత కుటుంబ నియంత్రణ సంఘ అధ్యక్షులు లెఫ్టినెంట్ కర్నల్ బి. ఎల్. చెయిన్స్‌కు శ్రీమతి ప్రేమలతా గుప్తస్వాగతం చెప్పారు.

లెఫ్టినెంట్ కర్నల్ చెయిన్స్, కుటుంబ నియంత్రణ కేంద్రములో "వసెక్టమీ" ఆపరేషన్‌లకు ప్రారంభోత్సవం చేశారు.

ఉపాధ్యాయుల స్థాయి మీదనే విద్యాస్థాయి ఆధారపడింది: శ్రీమాలి

న్యూఢిల్లీ, మే 30

ఉపాధ్యాయుల ఆర్థిక సామాజిక గౌరవస్థాయిమీదనే విద్యారంగము సామర్థ్యం విద్యాస్థాయి ఆధారపడి ఉంటాయని ప్రభుత్వమూ సమాజమూ కూడా గుర్తించినట్లు కేంద్రవిద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి నిన్న అన్నారు.

ఉపాధ్యాయ వృత్తి సంస్థల ప్రపంచ సమాఖ్య ఐదు దినాల సమావేశాన్ని నిన్న శ్రీ మాలి ప్రారంభించారు. ఈ సమావేశం ఆసియాలో ఉపాధ్యాయుల స్థాయిని గురించి చర్చిస్తుంది. ఈ సమావేశానికి 12 దేశాలనుండి 25 మంది ప్రతినిధులు హాజరౌతున్నారు. భారత దేశ ప్రతినిధులు ఆర్గురు కూడా ఉన్నారు. ఈ సమావేశానికి ప్రతినిధులు పంపిన దేశాలు ఇవి: ఆస్ట్రేలియా, బైబా, ఇజ్రాయిల్, జపాన్, కొరియా, మలయా, న్యూజీలాండ్, ఫిలిప్పీన్స్, సిరియా, థాయిలాండ్, వియట్నాం.

నిజామాబాదు యువజన సంఘం సాంస్కృతిక ప్రదర్శనలు

నిజామాబాదు, మే 30

నిజామాబాదు యువజన సంఘం గాంధీ పేట బ్రాంచి ఆధ్వర్యమున గాజుల్ పేటలో 28వ తేదీన "రక్త సంబంధాలు" "నాదెల్లి" అనే రెండు నాటికలు ఆరుబయలులో ప్రదర్శింపబడినవి.

రెండు నాటికలలోను ఎస్. మల్లయ్య, బి. గంగారాం, ఆర్. సాయన్న, సి. రాజయ్య, కె. విశ్వనాథం, జి. గ గావర్, పి.శివశంకర్, ఎ. నారాయణ (స్త్రీపాత్ర), ఎ. రాజగౌడ (స్త్రీపాత్ర), సమర్థవంతంగా నటించి ప్రేక్షకులమన్ననలనుపొందారు సాగర్ గౌడ, ధర్మపురి, స్వామి, దేవేందరుని గ్ గార్లచే నాట్యప్రదర్శనలు యివ్వబడినవి.

ఉత్తమ నటన ప్రదర్శించిన వారికి శ్రీ ఇనార్డస్ పర్వరచిన బహుమతులను శ్రీ స్వర్గంరాములు వంచిపెట్టారు.

ప్రభాకరెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం

హైద్రాబాదు, మే 30

సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా జులై 1వ తేదీ నుంచి హైద్రాబాదు నగర పోలీసు అధీన ప్రాంతంగా నిర్వహించ బడుతుంది

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ప్రకటన
విషయం: పన్నులు- వృత్తి పన్ను- పన్నుల బకాయి

1-4-1958 నుండి అమలులో వున్నట్టి 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 257 సెక్షన్ నిబంధనల ప్రకారం, మరియు హైదరాబాద్ మరియు సికిందరాబాద్ కార్పొరేషన్ 1957 వృత్తి పన్ను నిబంధనల ప్రకారం హైదరాబాద్ నగరములో పబ్లిక్ మరియు ప్రయివేటు రంగములలో పనిచేస్తున్న ఉద్యోగులు దరు: 100/- అంతకుపైగా వేతనము పొందుచున్న ఉద్యోగుల దరు వృత్తిపన్ను చెల్లించు బాధ్యత కలిగి వున్నారని ఇందుమూలమున తెలియజేయబడినది.

పై నిధనల ప్రకారము వృత్తి పన్ను బకాయి వున్న వారందరు పదవి తీసుకొన్నప్పటి నుండి 30 రోజులలోపున నియామకపు తేదీ వివరములు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు తెలియజేయవలసిన బాధ్యత వారిపైన వున్నది. పైన పేర్కొనబడిన చట్టపు నిబంధనల ప్రకారం తెలియజేయనియెడల రు: 50/- కి మించని జరిమానాతో శిక్షించుటకు అర్హులగుదురు.

ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపున కోరబడిన వివరములను వృత్తిపన్ను యొక్క అసిస్టెంట్ అసెస్సర్ అండ్ కలెక్టర్‌కు అందజేయవలసినదిగా ఉద్యోగులను కోరనైనది. ఈ ప్రకటనలో పేర్కొనబడిన వారిపై సదరు చర్యతీసుకొనుటకు పూర్వం మరొక ప్రకటన జారీ చేయబడదు.

కమీషనర్ తరఫున.

15 వ ప్రఖ్యాత వారము
ఏమిటోయ్ 5 గంటలయినాకూడా ఆఫీసులో ఆలోచేదే ట్టేపిస్తున్న ఉన్నంతసేపూకూర్చునే వాడు ఈవేళ ఇంత తొందరగా వెళ్ళిపోతున్నాడేమిటి ?!!!
ఈవేళ అన్నపూర్ణాలారి బదువుకున్న అమ్మాయిట సినీమాకి వెళ్ళొస్తాట్ట అదేసంగతి.
సత్యమూర్తి
దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—నవయుగ.

3 వ వారము
ఉత్తమ వినోదవంతమైన చిత్రం
ఎ. జి. ఫిల్మ్స్:
'ఎక్ రాజ్'

తా॥ జమున, కిషోర్‌కుమార్, ప్రాణ్, ఆగా, లలితాపవార్.
దర్శకత్వం: శక్తిసామంత్
సంగీతం: చిత్రగుప్త.
ప్యాలెస్-హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

నేడు 3-15కు ప్రారంభం
కులగోత్రాలు
తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రమణారెడ్డి.
సూర్‌మహల్
ఆటలు: 3-15, 6-30, 9-30

10 వ వారం
బసంత్-నటరాజ్
హైదరాబాద్ సికిందరాబాద్
లలితా కళాచిత్ర పిక్చర్స్ వారి
లవకుశ
ఎన్.టి.రామారావు, సి.పుల్లయ్య, నిమ్మగడ్డ రాజారావు
ప్రతి రోజూ 3 ఆటలు.
2 గం॥ 6 గం॥ 9.45 గం॥
BS

5 వ సంయుక్త వారం
ఎన్. ఆర్. ప్రదర్శన్
టార్జాన్ ఇన్ జాదూగర్

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 41412 (42262)
హైదరాబాద్, మే 30
(క్వింటల్ ధరలు)
క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలకులు బియ్యం	53-00 55-50
గుజ్జులు	56-00 58-00
నెం 19 నెంబర్లు	51-00 58-00
దొడ్డు బియ్యం	48-00 51-00
బసంగి	49-00 52-00
నానకరాలు	53-00 58-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	44-00 48-00
24 నెంబర్లు	62-00 68-00
ఎస్. టి. కె. బియ్యం	62-00 67-00
కొత్తసాంబర్లు	62-00 70-00
పాత సాంబర్లు	66-00 77-00
కుసుమ బియ్యం	59-00 60-00
వచ్చజొన్నలు	35-00
చెట్టిజొన్నలు	29-00 35-00
తెల్లజొన్నలు	44-00 48-00
పసుపు	145-00 147-00
కందులుపెద్దవి	59-00 67-00
కందులుచిన్నవి	54-00 61-00
మనుములు	70-00 76-00
సెనగలు	46-75 46-55
పెసలు	44-00 48-00
ఉలవలు	31-00 31-50
బెల్లం	85-00 95-00
మిరపకాయలు	190-00 280-00
చింతపండు	45-00 70-00
పుల్లిగడ్డ	12-00 16-00
మెల్లిగడ్డ	75-00 85-00
తెల్లనువ్వులు	95-00 110-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	48-00 50-00
ఇలాతిపప్పు పెద్దది	109-00 111-00
ఇలాతిపప్పు నం|1కి	79-00 83-00
బన్సిగోధుమలు	60-00 70-00
కర్‌బతిగోధుమలు	52-00 58-00
రాజిపప్పు పెద్దది	85-00 87-00
రాజిపప్పు చిన్నది	77-00 79-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 69-00
పల్లుకూనె 10కిలో	18-00 18-06

16 వ సంయుక్త వారం
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(ఈస్మన్ కలర్)
pushpa picture's
Taj Mahal
in EASTMANCOLOR
PRODUCTION M. SADIQ
MUSIC ROSHAN SAHIR
ప్రభాత్ - హైదరాబాద్
అలంకార్ - సికిందరాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
మరియు స్టేట్ — బొరంగాబాద్
— విజయ రిలీజ్.

భరణి పిక్చర్స్
చిత్రోత్సవం
రీగల్ - ఖైరతాబాద్.
ఆటలు: 6-00, 9-30.
నేడు
విప్ర
నారాయణ
— నవయుగ.

నేడు మ॥ 12-15 కు రాయల్‌లో విడుదల
మొదటిప్రేమ మొదటి సన్నివేశం అత్యంత ఆనందము కొసగును.
నటరాజ ప్రొడక్షన్: ఫస్ట్‌లవ్
(వయోజనులకు మాత్రమే)
FIRST LOVE
PRODUCED & DIRECTED BY VED-MADAN MUSIC DATTARAM
తా: కుమారి నాజ్, మహమూద్, రాజ్ మెహర, అమర్, ప్రీతిబాల.
నిర్మాత, దర్శకుడు: వేద్ మదన్, సంగీతం: దత్తారామ్.
రాయల్ హైదరాబాద్ శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15. 3-15, 6-15, 9-30.
మనోహర్ సికిందరాబాద్ శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
— శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడే మధ్యాహ్నం 12-15 గం. గొప్ప విడుదల
పురుషునితో సమానమైన ధైర్యసాహసములుగల యువతి వీరోచిత గాథా చిత్రం
బిమల్ రాయ్ ప్రొడక్షన్స్:
* బందిని *
అశోక్‌కుమార్, నూతన్, ధర్మేందర్.
దర్శకత్వం: బిమల్ రాయ్ సంగీతం: ఎస్. డి. బర్మన్
అశోక్ ఉ॥ 10-0 నుండి 1-0 గం: ఆటల సమయములో అడ్వాన్సుబుకింగ్.
మినర్వా ఆటల సమయములో అడ్వాన్సుబుకింగ్
నేడు, రేపు ఆదివారములలో 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30
— డిస్ట్రిబ్యూటర్స్ రషీద్ మెహతా అండ్ కంపెని.

రైల్వే, తంతి, తపాలా శాఖల సహకార సంఘాలు

పరిశీలక బృందం సూచనలు

న్యూఢిల్లీ, మే 30

రైల్వే, తంతి, తపాలా శాఖల్లో సహకార సంఘాల నిర్వహణ తీరును సమీక్షించడానికి కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ నియమించిన పరిశీలక బృందం ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. సహకార సంఘాలకూ, రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకులకూ మధ్య మరింతసన్నిహిత సంబంధాలుండాలని ఆ బృందం ఆనివేదికలోసూచించింది. సభ్యులవద్దనుంచి, యితరుల వద్దనుంచీ డిపాజిట్లు తీసుకునే పరపతి సంఘాలు తగినంతగా నగదు వనరులను సమకూర్చుకోవడం ముఖ్యమని కూడా ఆ బృందం సలహా యిచ్చింది.

నిరుడు అక్టోబరులో యీ పరిశీలక బృందం నియమించబడింది. రైల్వేలూ తంతి, తపాలా శాఖలతో సహకార సంఘాల వ్యవస్థ, ఆర్థిక వనరుల పరిస్థితిని పరిశీలించి, వాటి అభివృద్ధికి తగు సూచనలు చేయవలసిందని యీ బృందాన్ని కోరారు.

వివిధ తరహాల సహకార సంఘాల సమస్యలను గురించి స్వయంగా తెలుసుకునేందుకు యీ బృందం ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా, సాట్నా ల్లోనూ, అనగరాల చుట్టు ప్రక్కలా పనిచేస్తూన్న సహకార సంఘాలను చూసి వచ్చింది. మొత్తంమీద, యీ బృందం ఈ రెండు శాఖలలోని 19 పరపతి సంఘాలనూ, 8 వినియోగదార్ల సంఘాలనూ 8 కేంటీన్‌లనూ, ఒక విక్రయ దార్ల సంఘాన్నీ, 8 కూలీల సహకార సంఘాలనూ 4 గృహ నిర్మాణ సంఘాలనూ చూసి వాటి నిర్వహణ తీరును పరిశీలించింది.

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ అధికారి శ్రీ జి. డి. గోస్వామి యీబృందానికి అధ్యక్షులు.

ఈ బృందం అనేక ముఖ్యమయిన సిఫార్సులను చేసింది. పరపతి సంఘాలకూ, రాష్ట్ర సహకారబ్యాంకులకూ సరియైన వ్యాపార సంబంధాలు లేవని యీ బృందం తమ నివేదికలో పేర్కొన్నది. చాలా పరపతి సంఘాలు రాష్ట్ర సహకార బ్యాంకులకు అనుబంధించబడిలేవనీ, యేవో కొన్ని సందర్భాలలోతప్ప రాష్ట్ర సహకారబ్యాంకులు పరపతిసంఘాలకు తగినంతఆర్థిక సహాయం చేయడం లేదనీ యీ నివేదికలో పేర్కొన బడింది.

గృహ నిర్మాణ, తదితర పథకాల నిర్వహణ బాధ్యత పరపతి సంఘాలకు అప్పగించరాదని, ఆ పథకాలఅమలుకు ప్రత్యేకంగా సహకార సంఘాలను యేర్పాటు చేయాలనీ యీ సంఘము సూచించింది.

రైల్వే సిబ్బందిలో దాదాపు 54 శాతం మాత్రమే యీ సహకార పరపతి సంఘాలలోసభ్యులుగా వున్నారు. వీటిలో కొత్త సభ్యులు జేరేందుకు చర్యలు తీసుకోవాలని యీ బృందం సిఫార్సు చేసింది. రైల్వే సిబ్బందిలో 75 శాతం మంది తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికీ, నూటికి నూరు మందీ చతుర్థ ప్రణాళిక ఆఖరు నాటికీ యీపరపతి సంఘాలలో సభ్యులయ్యేట్లు చూడాలనీ, ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలనీ యీ బృందము అభిప్రాయపడింది.

తంతి, తపాలా శాఖలో ప్రస్తుతం 116 సహకార పరపతి సంఘాలు పని చేస్తున్నాయి. దేశంలోని 266 తంతి, తపాలా శాఖ డివిజన్‌లలోనూ 266 సహకార సంఘాలుండాలని యీబృందం సూచించింది. అంటే కొత్తగా మరో 150 సంఘాలను యేర్పాటు చేయాలన్న మాట.

రైల్వేలలో వినియోగదార్ల సహకార సంఘాలను యింకా పెచ్చుగా ఏర్పాటు చేయవలసి వుందనీ, వాటి సభ్యత్వాన్ని పెంపొందించవలసి వుందనీ యీ బృందం అభిప్రాయం. దాదాపు 20 మైళ్ళ విస్తీర్ణంలో ప్రతి 600 కుటుంబాలకూ ఒక వినియోగదార్ల ప్రాథమిక సహకార సంఘాన్ని నెలకొల్పాలని ఆ బృందం సిఫార్సు చేసింది.

వినియోగదార్ల సహకార సంఘాలలో రైల్వే ఉద్యోగుల భార్యలకు కూడా సభ్యత్వం వుండాలని యీ బృందం సూచించింది. ఈ సహకార సంఘాలకు మూలధనాన్ని సమకూర్చడంలో రైల్వే పాలక సంస్థ తోడ్పడాలనీ. ఆర్థికసహాయం చేయాలనీకూడా యీ బృందం సిఫార్సు చేసింది.

రైల్వేలలో ఇప్పుడు ఇంచుమించు 200 వినియోగదార్ల సహకారసంఘాలున్నాయి. మరో 100 సంఘాలను యింకా యేర్పాటు చెయవలసి వుంది.

తృతీయ ప్రణాళిక ఆఖరియ్యేలోగా దాదాపు 150 కార్మికసహకార సంఘాలను ఏర్పరచాలనియీబృందం సూచించింది. నాల్గవ ప్రణాళికా కాలంలో మరో 250 సంఘాలను నెలకొల్పేందుకు పథకాలు రూపొందించారు.

రైల్వే, తంతి, తపాలా శాఖల కార్యాలయాలలో కేంటీనులను కంట్రాక్టు కివ్వరాదనీ, వాటిని సహకార పద్ధతులలో నిర్వహించాలనీ యీబృందం సూచించింది.



మెహదీపట్నం హైదరాబాదులో ఆరు బయలు రంగస్థలానికి రాష్ట్రగవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ ఈ నెల 23 న శంకుస్థాపన చేశారు.

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే యంత్రాలతోనే విద్యుదుత్పాదన

వాషింగ్‌టన్, మే 30

విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తూ ఉప్పు నీటిని శుద్ధిచేసే యంత్ర నిర్మాణాన కాశాలను గురించి అమెరికా పరిశీలిస్తున్నదనీ ఈ విషయంలో ఇది ప్రపంచంలోకెల్లా తొలిప్రయత్నమనీ తెలుస్తున్నది.

ఇటీవలనే పూర్తయిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ యంత్రాన్ని కీవెస్ట్ (ఫ్లారిడా) లో నిర్మించటానికి చేయబడిన ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు అమెరికా దేశీయాంగ శాఖ ప్రకటించింది.

రోజుకు 60 నుంచి 80 లక్షల గాలన్‌లు (220 నుంచి 300 లక్షల లీటర్లు) దాకా మంచినీటిని తయారు చేయటంతో పాటు 22 నుంచి 44 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని కూడా జనింపచేసే ఒకయంత్రాన్ని నెలకొల్పవచ్చునని ఈ నివేదిక సూచిస్తున్నట్లు దేశీయాంగశాఖ అండర్ సెక్రటరి జేమ్స్ కె కార్ చెప్పారు. ఈయంత్ర నిర్మాణానికి సుమారు 50 లక్షల డాలర్లు ఖర్చౌతుంది.

ఈ యంత్రాన్ని నూనెతో నడిపించాలో లేక అణు ఇంధనంతో నడిపించాలో నిర్ణయించబడలేదు.

ఉప్పు నీటిని మంచినీరుగా మార్చటానికి వివిధ పద్ధతులను పరీక్షించేనిమిత్తం అమెరికా అయిదు యంత్రాలను నిర్మిస్తున్నది. వీటిలో మూడు యంత్రాలు అప్పుడే పని ప్రారంభించినవి. రోజుకు ఇవి మొత్తం 32,50,000 గాలన్‌ల ఉప్పునీటిని శుద్ధి చేయగలవు.

ఆసియా దేశాలలో చైనా అధ్యక్షుని పర్యటన

అమెరికా పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, మే 30

ఇటీవల అనేక ఆసియా దేశాలలో చైనా అధ్యక్షుడు లియో షావ్‌చీ జరిపిన పర్యటనపై వ్యాఖ్యానిస్తూ "క్రిస్టియన్ సైన్స్ మానిటర్" అనే అమెరికన్ పత్రిక ఆయన గారి మాయ మాటలను గురించి ప్రస్తావించి "చౌఎన్‌లే నెహ్రూను మోసగించినట్లుగా ఈ మాయ మాటల ద్వారా సుకర్నో, నివిన్, సిహనౌక్‌లను మాయ పుచ్చడమే" ఆయన ఉద్దేశము కావచ్చునని వ్రాసింది.

"చైనాఎత్తులు" అనే శీర్షిక క్రింద ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది. ఇండోనేషియా, బర్మా, కాంబోడియాలలో పర్యటన సుదర్శనగా చైనా ప్రధాని చౌఎన్ లై నెహ్రూను మోసగించినట్లుగా వియోషావోచి సోకర్నో, నీలిన్స్ సిహనౌక్‌లను మోసగించడం లేదని గుండెమీద చెయ్యి వేసుకొని ఎవరు అనగలరు?

కడపలో రిలే కేంద్రం

జూన్ 17 న ప్రారంభించే సూచన

హైదరాబాదు, మే 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడపలోను, విశాఖపట్నంలోనునిర్మించబడనున్న రెండు ఆకాశవాణి రిలే కేంద్రాల్లోను కడపలోని రిలేకేంద్రం నిర్మాణం పూర్తవుతున్నది.

ఈరిలే కేంద్రం జూన్ 17 వ తేదీన ఆకాశవాణి కార్యక్రమాల రిలేను ప్రారంభించి రాయలసీమ ప్రాంతాలలోతలకు సేవచేయగలదని తెలుస్తున్నది. — .... (మా. వి.)

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయంలో

జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం 6-30 గంటలకు ప్రముఖ పండితులు శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి "ఆంధ్రపురాణం" కావ్యగానం చేస్తారు. సభకు డా॥ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహిస్తారు. సాహితీప్రియులందరూ హాజరు కావాలని "రసధుని" పక్షాన శ్రీ మాదిరాజు రంగారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్ణవిచక్షణ చూపడం నేరంగా అమెరికాలో శాసనం

అధ్యక్షుడు కెనెడీ కొత్తగా తలపోస్తున్నట్లు వైట్ హౌస్ వెల్లడి

వాషింగ్టన్, మే 30

అమెరికాలోని దుకాణాలు, రెస్టారెంట్లలో వర్ణవిచక్షణను పాటించకుండాచేసే నిమిత్తం కొత్తగా పౌరహక్కుల శాసనాన్ని ఒకదాన్ని తయారు చేయించేందుకు అమెరికా అధ్యక్షుడు కెనెడీ తలపోస్తున్నట్లు వైట్ హౌస్ ప్రకటన వెల్లడించింది.

అధ్యక్షుని పత్రికా వ్యవహారాల కార్యదర్శి పీరీసాలింజర్ తయారయ్యే శాసనం వివరాలు తెలుప నిరాకరించాడు. ఈ వారమే ఏదో సంభవిస్తుందనుకొనే అవకాశం లేదన్నాడు కూడా.

ఈ శాసనం ద్వారా అమెరికాలోని వాణిజ్య వ్యాపారసంస్థ లన్నింటా వర్ణవిచక్షణ చూపడం నేరంగా పరిగణించబడుతుంది.

.....

చిత్రనిర్మాతఎల్లప్పుడూ పరీక్షకువెళ్ళే విద్యార్థి

ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వడంపై శ్రీబిమల్ రాయ్ అభిప్రాయం

(మా విలేఖరి)

హైదరాబాదు, మే 30

ప్రతిచిత్రాన్నీ విడుదలచేస్తున్నప్పుడెల్లా తానొక పరీక్షయిస్తున్న విద్యార్థివలె భావించుకుంటానని ప్రజాభిప్రాయంమీదనే చిత్రవిజయం ఆధారపడి ఉంటుంది కాబట్టి చిత్రనిర్మాత ఎల్లప్పుడూ విద్యార్థివలెనే ఉండాలనీ ప్రఖ్యాత దర్శక నిర్మాత శ్రీ బిమల్ రాయ్ యీ సాయంత్రం విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ అన్నారు.

తాను బాక్సాఫీస్ హిట్స్‌మీద నమ్మకం కలిగినవాడను కాననీ వ్యాపార దృక్పథమూ ఉండడం అవసరమైనప్పటికీ చిత్రానికి విలువలు పోషించడం కూడా ముఖ్యమని తాను భావిస్తున్నాననీ శ్రీ బిమల్ రాయ్ పేర్కొన్నారు. చిత్రనిర్మాణ వ్యయం అధికమౌతున్న అంశాన్ని ఆయన ప్రస్తావించి ఇందుకుస్టార్ వాల్యూను పోషించాలనుకోడం ముఖ్యాంశంగా ఉంటున్నదన్నారు. అయితే స్టార్ వాల్యూ దృష్టిని ఛేదించడానికి శాంతారాం వంటి నిర్మాతలు కృషిచేస్తున్నారని కూడా ఆయన అన్నారు.

తెలుగుచిత్ర వ్యాపారరంగంవి స్వతంగా ఉండనీ తెలుగు చలన చిత్రాల స్థాయికూడా గణనీయంగానే ఉంటున్నందున అనేక చిత్రాలు హిందీలోకి కూడా పరివర్తితమౌతున్నాయనీ ఆయన ప్రస్తావించారు.

ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్‌కు తానొక స్క్రిప్టు అందజేసి ధనసహాయాన్ని కోరగా అందులో వ్యాపార విలువలు లేవని త్రోసిపుచ్చడం జరిగిందంటూ శ్రీ బిమల్ రాయ్ వ్యాపారపు విలువలకోసం ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా తాపత్రయపడేట్లయితే ఇక కార్పొరేషన్ లక్ష్యమేమిటని ప్రశ్నించారు. తాను మళ్ళీ ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కోటక్‌తో చర్చిస్తానని కూడా ఆయన అన్నారు.

శ్రీ బిమల్ రాయ్ హైదరాబాద్‌కు తొలిసారిగా వచ్చారు. స్థానికంగా ఉన్న శ్రీసాగర్ స్టుడియోస్‌నుకూడా

హైదరాబాదు ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు సిబ్బంది

రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం

హైదరాబాదు, మే 30

నిన్న సాయంత్రము జరిగిన హైదరాబాదు ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవసభలో ఇన్‌కంటాక్సు కమీషనరు శ్రీ యం. ఎస్. నడకర్ణి ప్రసంగిస్తూ కార్యాలయములో పగలల్లా కష్టించి పనిచేసే ఉద్యోగుల శారీరక మానసికవిశ్రాంతి, వికాసం పొందవలసిన అవసరమెంతయినా వున్నదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

జాతీయ ఆర్థికపరిస్థితుల దృష్ట్యా ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు నుంచికొందరు ఉద్యోగులను కమీషన్ పదవులకు యెంపిక చేయటంజరిగిందని విరామ సమయంలో క్రీడలలోనువివిధ రిక్రియేషన్ కళలలో జరిగే కార్యకలాపాలలోను పాల్గొనేవారే ఎంపిక చేయబడ్డారని ఆయన చెప్పారు. ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు రిక్రియేషన్ క్లబ్ క్రీడలతోపాటు గ్రంథాలయం, ఆయన సందర్శించనున్నారు. దాని పునః నిర్మిస్తున్న "జే నజీర్" థియేటరికి కొన్ని బోట్ డోర్ దృశ్యాలు హైదరాబాదులో తీయదలుస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ చిత్రం అనంతరం సిపాయిల ముట్టడి నాటి వాతావరణం ఆధారంగా ఒక చిత్రాన్ని షర్టుమన్ కలర్‌లో తీయదలుస్తున్నట్లు దానికై దిలీప్‌కుమార్‌నుబుక్ చేసినట్లు ఆయన చెప్పారు.

ఏమైనా చిత్రనిర్మాణంలోఉపయోగించే బల్బు నుండి ప్రతి పరికరమూ విదేశీద్రవ్యం వెచ్చించనిదే లభించని స్థితిలో మన చలనచిత్ర పరిశ్రమ ఉన్నదనీ శ్రీ బిమల్ రాయ్ ప్రస్తావించారు.

నగరంలో రేపు విడుదలవుతున్న "బందిని" చిత్రం బొంబాయిలో మంచి ప్రజాదరణనుచూరగొన్నదనీ బెంగాలీ నవల ఆధారముగా నవలకు న్యాయం చేకూరుస్తూ తానీచిత్రం తీశాననీ శ్రీ బిమల్ రాయ్ ప్రస్తావించారు.

మాతృభాష నమోదుకు కొన్ని రాష్ట్రాల అంగీకారం

పాఠశాల ప్రవేశ అనుమతి ఫారాలలో

న్యూఢిల్లీ, మే 30

పాఠశాల ప్రవేశ అనుమతి ఫారాలలో మాతృభాషను పేర్కొనుటకై ప్రత్యేక కాలమ్‌ను ఐదురాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం ప్రవేశపెట్టినవి. ఇవి అస్సాం మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ కేరళ మహారాష్ట్ర మరియు అక్కడీవి, మినికాయ్, అమిన్‌దీవులు.

— .....

శ్రీ మనుభాయి షా

బెర్లిన్, మే 30

భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయిషా నేడు సర్బిమ బెర్లిన్‌కు వచ్చారు.

పశ్చిమ మందిరము విహారయాత్రలు, విద్యార్థి కార్యక్రమాలు మొదలయినవి నిర్వహిస్తున్నందుకు శ్రీ నడకర్ణి సమర్థాన్ని వెల్లడిస్తూ యీశాఖలో పని చేయువారుగా రిక్రియేషన్ క్లబ్‌లో సభ్యులుగా చేరవలసిందనీ ప్రశంసించారు. నిన్న జరిగిన క్లబ్ వార్షికోత్సవ సభకు శ్రీమతి నడకర్ణి అధ్యక్షత వహించి యీ సంవత్సరములో నిర్వహించబడ్డ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. క్లబ్ కార్యదర్శి శ్రీ తజ్మల్ ఖాన్ సంస్థ వార్షిక నివేదికను చదివారు. శ్రీ జె.పి. సింగ్, శ్రీ ఎస్. ఎల్. నారాయణరావు (న్యూఢిల్లీ) శ్రీ ఆర్. ఎస్. జైన్ (బొంబాయి).

హామీద్ మీర్జా తదితర ప్రముఖులు వార్షికోత్సవం జయప్రదం కావాలని కాంక్షిస్తూ శుభాకాంక్షలు పంపారు. సాంస్కృతిక ప్రదర్శనాల అనంతరం క్లబ్ సంయుక్త కార్యదర్శి శ్రీ మురళీధర్‌రావు వందన సమర్పణతో సభ ముగిసింది.

నేడే అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం
జంట నగరములలో నేడే విడుదల
శ్రీ వి. శాంతారామ్‌చే తీయబడిన అత్యంత వినోదవంతమైన చిత్రం.
గగుర్పాటు కలిగించు వన్యఘట్టముల నాకర్షవంతముగా చిత్రించబడినది
సెహరా
(ఈస్మన్ కలర్)
దిగ్దర్శక వి. శాంతారామ్
తా: సంధ్య, ప్రశాంత్ (క్రొత్త నటుడు), లలితాపవార్, ఉల్లాస్, ముంతాజ్.
జమ్‌షిద్ మహల్ (పూర్తి ఏర్‌కండిషన్డు), హైదరాబాద్. శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
& అంజలి (డీలక్స్ థియేటర్), సికిందరాబాద్. శుక్ర, శని, ఆది, సోమ 4 ఆటలు: ఉ॥ 10-20, 3-15, 6-30, 9-30.
నిరాశచెందక వెంటనే మీ సీట్లను బుక్ చేసుకోండి.
— అలంకార్ చిత్రా (డిస్ట్రిబ్యూటర్స్) లిమిటెడ్ విడుదల.

Edited Printed and published by N. Nrothm Reddy M. A. for the Golkonda publication Ltd at Golkonda printing press Hyderabad (A. P.)